నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | మే 12, 2024 | www.navatelangana.com

ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి

- కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా

నవతెలంగాణ-వరంగల్

ఫ్లైయింగ్ స్క్వాడ్ బందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా అన్నారు. శనివారం ఆయన వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖమ్మం ప్రధాన రహ దారి నాయుడు పెట్రోల్ పంప్ వద్ద గల చెక్ పోస్ట్ ను, ఎం జి ఎం ఆసుపత్రి ఆన్ లిమిటెడ్ వద్ద గల చెక్ పోస్టు లను ఆస్మికంగా సందర్శించి బందాలు ఫ్లైయింగ్ స్క్వాడ్ నిర్వర్తిస్తున్న విధులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిఖచ్చి తంగా అమలు చేయాలని అన్నారు. వచ్చే 48 గంటలు మరింత అప్రమత్తంగా ఉంటూ ప్రలోభా లకు గురి చేసే చర్యలను నిరోధించుటకు గట్టి



నిఘా పెట్టాలని అన్నారు. స్టాటిక్ సర్వలేన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిబద్ధతతో ఎన్నికల విధులను నిర్వహించా లన్నారు. ఎన్నికల సంఘం నిబంధన లను పక్కగా పాటించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మద్యం ఇతర వస్తువుల పంపిణీ పై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గంలోని చింత నెక్కొండ చెక్ పోస్టును ఆయన పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి అజిత్ రెడ్డి, లైజన్ ఆఫీసర్ నయిమ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-వరంగల్



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్‌పరిధి బొల్లికుంట వడ్డెర సంఘం నుండి 200 మంది బీఆర్ఎస్, బీజేపీల నుండి స్థానిక డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్) ఆధ్వర్యంలో బొల్లికుంటలో వరంగల్ పార్లమెంటు ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వారికి కండువాకప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరిమాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు, పాలన, సంక్షేమపథకాలు వలన ప్రజలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు పథకం చాలా అద్భుతంగా అమలవుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్ సౌక ర్యం, మహిళలకు రూ.500లకు గ్యాస్, ప్రతి ఇంటికి జీరో కరెంటు 200 యూనిట్లు ఫ్రీ ప్రజల వద్దకే పాలన ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా ప్రజల వద్దకే అధికారులు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నారని అన్నారు. ఆగస్టు 15లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే ఏకైక లక్ష్యమన్నారు.డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మ న్) మాట్లాడుతూ సీఎం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, అనుముల భాస్కర్ రెడ్డి, దొంతి వెంకట్ రెడ్డి, రేకుల రాజిరెడ్డి, సూర్య కుమారస్వామి, బొజ్జం సదానంద కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిరికొండ సంపత్,సీనియర్ నాయ కులు పసునూరి జాన్ ప్రభాకర్, రాజు, శశికాంత్, బూత్ ఇంచార్జిలు పసునూరి ప్రభాకర్, అనుముల నర్సింహారెడ్డి, దొంతి రవీందర్ రెడ్డి, మురళిదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

నవతెలంగాణ-నెక్కొండ



వరంగల్ పోలీస్ కమిషన ర్ ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలో పార్లమెంట్ ఎన్ని కలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని నెక్కొండ ఎస్సై మహేందర్ కోరారు. శనివారం విలేకరులతో ఎస్ఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా శనివారం సాయంత్రం నుంచి 13న సోమవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాల్సిందిగా ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. ఎన్నికల్లో భాగంగా ఓటు వేయడానికి వచ్చిన వ్యక్తి మొబైల్ ఫోన్లు, వాహనాలు 200మీటర్ల దూరంగా పెట్టి వస్తేనే లోపలికి అనుమతిస్తామన్నారు. ఎన్నికలకు 48 గంటల ముందు అనగా శనివారం సాయంత్రం ఎటువంటి ప్రచారాలు చేయకూడదని, మద్యం సేవించి పోలింగ్ స్టేషన్ దగ్గరికి వచ్చి న్యూసెన్స్ చేస్తే వారి పైన కేసులు నమోదు చేస్తామన్నారు. పోలింగ్ స్టేషన్ 200 మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్లలో ఇంటి వాళ్ళు తప్ప మిగతా ఎవరున్నా వారిపైన కేసులు నమోదు నమోదయితాయని, శనివారం సాయంత్రం నుండి 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల నియమాలని అతిక్రమించి ప్రచారాలు చేసిన, నియమాలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

అంతర్జాతీయ విద్య సదస్సుకు డాక్టర్ పరంజ్యోతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఈనెల 12నుండి 18వరకు హెల్సింకి, ఫిన్లాండ్ దేశాల్లో జరిగే అంతర్జాతీయ విద్యా సదస్సుకు నగరంలోని ఓయాసిస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జన్ను పరంజ్యోతి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పరంజ్యోతి మాట్లాడుతూ హెల్సింకి, ఫిన్‌ల్యాండ్ లో నాలుగు రోజులు, టాలిన్, ఎస్టోనియా లో రెండు రోజులపాటు సదస్సులు జరుగుతాయని, వివిధ దేశాల నుండి ప్రముఖ విద్యావేత్తలు హాజరయ్యే ఈ సదస్సులో భారతీయ విద్యా విధానంపై వివిధ దేశాలలో అవలంబిస్తున్న విద్యవ్యవస్థపై, మారుతున్న ఆధునిక విధానాలపై ప్రసంగిస్తున్నట్లు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన చేరుకు కొమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు అమ్మ రాజేష్, బీఆర్ఎస్ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3వేల ఆర్థిక సహాయం, 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పత్తినాయక్, మాజీ జెడ్పీటీసీ బుర్రి తిరుపతి, మండల బాధ్యులు బాల్నే వెంకన్న, పిఎసిఎస్ చైర్మన్ మురహరి రవి, ఎంపీటీసీ కడారి సునీతసాయిలు, నార్లపురం ఐలయ్య, ముస్కు ఐలయ్య, పల్లకొండ తిరుపతి, మంగళగిరి సదయ్య, మొగులోజు నాగన్న,గుండెబోయిన రమేష్, గోవింద్ సంపత్,ఆకులపెల్లి బిక్షపతి,సిద్దన రమేష్, పోతు వీరన్న, రవికుమార్, మహేష్, మురహరి వంశీకృష్ణ,అమ్మ రవి, కంకల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో పోలీసుల కవాతు

నవతెలంగాణ-పర్వతగిరి



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణకోసం, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు శనివారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన కూడలి వరకు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఎస్సైలు వెంకన్న, అనిల్ కుమార్, నరేష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


కనీస సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-నర్సంపేట



పోలింగ్ స్టేషన్ వద్ద ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కోరారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్లమెంటరీ ఎన్నికల్లో ప్రతిఒక్కరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల జిల్లా అధికారి, జిల్లా కలెక్టర్ స్పందించి పోలింగ్ స్టేషన్‌ల వద్దకు వచ్చే ఓటర్లకు ఎండ నీడనిచ్చే టెంట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఎండ తీవ్రత వడదెబ్బకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరిగాని సుదర్శన్, ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రాజశేఖర్, కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, ఈగ సత్యనారాయణ, నాగెల్లి సారంగం, ఎలికట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి తెర .. ప్రలోభాల వల



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంటు ఎన్నికల ప్రచారానికి శనివారం సాయం త్రం 5 గంటలతో తెరపడింది. శనివారం, ఆదివారాలు ఓటర్లపై ప్రలోభాల వలవేయడానికి ప్రధాన రాజకీయ పా ర్టీలు వ్యూహాత్మకంగా నగదు, మద్యం పంపిణీకి తెరతీయనున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూడు పార్లమెంటు నియోజకవర్గాలుండగా ఈ మూడు నియోజకవర్గాల్లో జాతీయస్థాయి నేతలు విచ్చేసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ(ఎం), సీపీఐ పార్టీల నేతలు వివిధ నియోజకవర్గాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. వరంగల్, మహబూబాబాద్, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గాలకు సంబంధించి ప్రచారం తారాస్థాయిలో జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో 7, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో 4, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో 1 నియోజకవర్గం ఉంది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఓటుకు రూ.200ల చొప్పున కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పంపిణీ చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మూడు పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో పార్లమెంటు ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రం 5 గంటలతో తెరపడింది. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రధాన పోటీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, బిజెపి అభ్యర్థి అరూరి రమేష్‌ల మధ్యనే వుంటుందని భావించారు. ప్రచారానికి తెరపడే సమయానికి బీఆర్ఎస్ ముందుకు వచ్చిందన్న ప్రచారం జరుగుతుంది. తొలుత బీఆర్ఎస్ నేతలు చేతులు ఎత్తేశారన్న ప్రచారంతోనే బీజేపీ రెండోస్థానంలో వుందన్న ప్రచారం జరిగింది. బీఆర్ఎస్‌కు ప్రస్తుత ఎన్నికలు జీవన్మరణ సమస్యగా పరిణమించింది. తన ఓటు బ్యాంకును నిలుపుకోవాలంటే గట్టి పోటీనివ్వాల్సి వుంది. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలహీనపడే పరిస్థితి లేకపోలేదు.

తొలుత ప్రచారంలో బిజెపి ప్రచారంతో దూసుకెళ్లిన ప్రచారం ముగిసేనాటికి పలు నియోజకవర్గంలో వెనుకంజ లో వుంది. ఈ క్రమంలో అందరూ తొలుత కాంగ్రెస్, బిజెపి మధ్యనే పోటీ వుంటుందని భావించినా, బిఆర్ఎస్ తన ఓటు బ్యాంకును నిలబెట్టుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. బీఆర్ఎస్ నేతలు అంతర్గతంగా చేతులు లేపితే తప్పా బిజెపి రెండో స్థానానికి పాకే అవకాశాలు కనిపించడం లేదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రధాన పోటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితల మధ్యనే వుండనుంది. బిజెపి అభ్యర్థి, మాజీ ఎంపి అజ్మీరా సీతారాంనాయక్ మూడోస్థానానికే పరిమితం కానున్నారు.

కీలక నేతల ప్రచారం

కాంగ్రెస్ పార్టీ తరుపున ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, శ్రీధర్ బాబు, కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ప్రచారం నిర్వహించారు. బిజెపి తరుపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, పలువురు బిజెపికి చెందిన కేంద్ర మంత్రులు సైతం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ తరుపున ఆ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లు బహిరంగ సభలు, రోడ్డు షోలు నిర్వహించారు.

సీపీఐ(ఎం) నుండి రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జి. నాగయ్య, పోతినేని సుదర్శన్, ఎస్. వీరయ్య, అబ్బాస్ తదితరులు ప్రచారం చేశారు. సిపిఐ తరుపున జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావులు ప్రచారం చేశారు.

ఆత్మరక్షణలో బీఆర్ఎస్

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో గత రెండు ఎన్నికల్లో బిఆర్ఎస్ భారీ మెజార్టీతో ఈ స్థానాన్ని దక్కించుకుంది. ఈసారి తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లో బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ ఏటికి ఎదురీదాల్సిన పరిస్థితి ఏర్పడింది. పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుండడం కాంగ్రెస్‌కు బలం కాగా, బీఆర్ఎస్‌కు ఒక్క ఎమ్మెల్యే లేకపోవడంతో పార్టీ శ్రేణులు తీవ్ర నిరుత్సాహంలో వున్నాయి. 3లక్షలకుపైగా భారీ మెజార్టీతో గెలిచిన ఈ స్థానంలో కాంగ్రెస్‌కు గట్టి పోటీనివ్వాల్సిన పరిస్థితి బీఆర్ఎస్‌కు ఏర్పడింది. తొలుత ప్రచారంలో కాంగ్రెస్, బిజెపిల మధ్యే పోటీ వుందని అనిపించినా, బీజేపీకి పలు నియోజకవర్గాల్లో పార్టీ నిర్మాణం సరిగ్గా లేదు. స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో పార్టీనిర్మాణం లేకపోవడం ఆ పార్టీకి ప్రతికూలంగా మారింది. పరకాల నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ బలంగా వున్నా ఫలితాల అనంతరం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి తనవర్గంతో బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరడంతో బిజెపికి అక్కడ ఇబ్బందులు తప్పేట్టు లేవు.

వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లోనే నగర ఓటింగ్‌పైనే బీజేపీ ఆశలు పెట్టుకుంది. భూపాలపల్లిలో కూడా పెద్దగా బీజేపీకి ఊపు లేదు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్యనే వుండనుందని పరిశీలకులు భావిస్తున్నారు. చివరి ఈ రెండ్రోజుల్లో పరిస్థితిని బట్టి కాంగ్రెస్ పార్టీకి ఎవరు పోటీ ఇస్తారనేది తేలనుంది.

ప్రచారానికి తెర.. ప్రలోభాల ఎర..

పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ప్రచారం శనివారం సాయంత్రం 5.00 గంటలతో ముగియగా, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు ప్రారంభం కానున్నాయి. శని, ఆదివారాలు ప్రధాన రాజకీయ పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు కీలక సమయం. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి ప్రధాన రాజకీయ పార్టీలు సమాయత్తమయ్యాయి. ఎన్నికల సంఘం ఈ ప్రలోభాలను ఏ మేరకు నిలువరిస్తుందో మరీ.

పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం : ఆర్ఓ, కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహణపై తీసుకుం టున్న చర్యలు, ఓటర్స్ వివరాలు, పోలింగ్ స్టేషన్స్ లోకేషన్స్, ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఈవీఎం కమిషనింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలు, పి ఓ, ఓపిఓ, వివరాలు, ఫిర్యాదులు, ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్, హెూమ్ వోటింగ్ నిర్వహణ, సర్వీస్ ఓటర్స్, వీడియో కెమెరా వెబ్ కాస్టింగ్, సిసి టీవీ, డిస్ట్రిబ్యూటింగ్ రిసె ప్షన్, కౌంటింగ్ సెంటర్స్, పోలిం గ్ నిర్వహణ ప్రదేశాలకు 144 సెక్షన్ అమలు తదితర అంశాల పూర్తి సమాచారాన్ని రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య వివరించారు. శనివారం సాయంత్రం 5 గంటలకు నుండి ఎన్నికల ప్రచారం ముగిసిందని తెలిపారు. ఇక ఎలాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. స్థానికేత రులు పార్ల మెంట్



నియోజకవర్గాలను వదిలి వెళ్లాలన్నారు. ఎన్నికల పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టామని అన్నారు.ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని అన్నారు.ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును విని యోగించుకోవాలని చెప్పారు.పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని. ఎన్నికల ప్రవర్తన నియ మావళి ఉల్లంఘన జరగకుండా వచ్చే 48 గంటలు ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలతో అను నిత్యం పర్యవే క్షించడం తో పాటు ప్రతి మండలానికి ఒక క్విక్ రెస్పాన్స్ టీం లను నియమించడం జరిగిందన్నా రు.ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ చేయుటలో భాగంగా ఇప్పటివరకు 98.29 శాతం ఓటర్స్ కు అందించామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించడం కొరకు కావలసిన 12 గుర్తింపు కార్డులు గురిం చి తెలియజేశారు. ఈ నెల 13 జరిగే పార్ల మెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఈ నెల 12న సాయంత్రానికే వారికి కేటాయించిన కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. 2126 మంది పీవోలు, 2126 మంది ఏపీవోలు, 4342 మంది ఓపీవోలకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకొని సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏఆర్‌వో లు తమ వద్దకు చేరిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారని చెప్పారు. పటిష్ట భద్రత చర్యలు, తదితర అం శాలపై అధికారులకు సూచనలు చేశామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలి : సీపీఎం









నవతెలంగాణ- నర్సంపేట

మతోన్మాద బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగ య్య కోరారు. శనివారం పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్ ఎదుట సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బలరామ్ నాయక్‌ను గెలిపించాలని కోరుతూ ద్విచక్ర వాహన ర్యాలీని రంగయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనలో ప్రజల సమస్యలను గాలికొదిలేసిందన్నారు. దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిందని, విద్య, వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటు లేకుండా పోయిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపిందని తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరలు రోజుంటికీ ఆకాశనంటుకుంటున్నాయన్నారు. ప్రజాస్వామిక బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కుట్రలతో కుయుక్తులతో బీజేపీ కూలిచ్చవేస్తుందని విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాసి నాలుగు కోడ్‌లతో కుదించి యాజమాన్యాలకు మేలు చేసిందన్నారు. ప్రశ్నించిన గొంతులను అణిచివేయడానికి కేసులు నమోదు చేసి జైలుకు పంపింపించిందన్నారు. ఎలక్టోరల్ బాండ్లతో అవినీతి చట్టబద్ధం చేయడానికి ప్రయత్నించిందని బీజేపీ అవినీతిలో కూరకపోయిందని దుయ్య పట్టారు.

ఈ ఎన్నికల్లో 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని బహిరం గంగా మాట్లాడుతున్నారన్నారు. హిందువులు, ముస్లింల నడుమ అనైక్యతను పెంచేందుకు భావోద్వేగాలను రెచ్చగొడుతూ పబ్బగడుపుకున్న బీజేపీనిఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంటరీ స్థానం నుంచి పోటి చేస్తున్న ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్‌అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కొరబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీద బాలకృష్ణ, కందికొండ రాజు, మండల అశోక్, హన్మకొండ సంజీవ, నాయకులు బుర్రి ఆంజనేయులు, ఇప్ప సతీష్, నిమ్మలబోయిన రమేష్, ఫరీదా, వజ్జంతి విజయ, కలకోటి అనిల్, జగన్నాథం, కార్తీక్, ఉదయగిరి నాగమణి, బిట్ర స్వప్న, కొలువుల గోపి, తెలకపల్లి లక్ష్మీనారాయణ, యాకలక్ష్మీ, రజిత, వెంకన్న, విలియం కేరి, శివ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : బిజెపి మతతత్వ రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడించాలని సీపీఎం మండల కార్యదర్శి నమ్మిండ్ల స్వామి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఉప్పరపల్లిలో సీపీఎం ఇతర వామపక్షాలు బలపరిచిన ఇండియా కూట మి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరుతూ గెలుపుకై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో మోడీ నేతత్వంలో బీజేపీ సర్కార్ పదేళ్ల పాలనలో మతాల పేరుతో, కులాల పేరుతో ఘర్షణలు సష్టించి దాడులకు పాల్పడింది తప్ప ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన హామీలైన బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ములుగు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని పొందుపరిచినప్పటికీ వాటిని అమలు చేయకుండా బిజెపి నిర్వర్యం చేసిందని విమర్శించారు. విభజన హామీల కోసం బిజెపి పోరాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కార్మిక చట్టాలను అమలు కోసం సిపిఎం బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అందే వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, సిపిఎం మండల నాయకులు మొగులోజు శారద, పరికి మధుకర్, మరియు కాంగ్రెస్ నాయకులు వట్టే శ్రీనివాస్ రెడ్డి, సమ్మెట బిక్షపతి, వల్లెపు మహేందర్ రెడ్డి, హనుమాన్ల నాగరాజు (సిపిఎం గ్రామ నాయకులు పోగుల అశోక్), పులి సారయ్య, హనుమాన్ల ఉపేందర్, సమ్మెట రాజు, ఉపాధి హామీ కూలీలు మరియు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ : నగరంలోని 29వ డివిజన్‌లో సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు బాబు ఆధ్వర్యంలో 29వ డివిజన్‌లోని ఎస్సీ కాలనీ, గోసంగివాడ, గంగపుత్రవాడ, రజకవాడ గాంధీ బొమ్మ, బట్టల బజార్, ఆంధ్ర బాలిక గల్లీ, బొడ్రాయి, పాపయ్యపేట, పెద్దమోరి, ఓఎస్‌నగర్, ప్రాంతాలలో ఇం టింటికి కరపత్రాలు పంచుతూ నినాదాలు చేస్తూ ప్రచారం నిర్వహించారు. సీపీఐ (ఎం) శాఖ కార్యదర్శి జోన్ కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సింగారపు బాబు మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశం రావణకాష్టంలా మండిపోతోం దని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని విధ్వంసం చేస్తోంద న్నారు. బీజేపీని మళ్లీఅధికారంలోకి రానివ్వొద్దని, రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న బీజేపీని ఎన్నికల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించేందుకు ఎర్రజెండా పార్టీలు పనిచే స్తున్నారు,బీజేపీ అధికారంలోకి వచ్చాక 20 కోట్ల ఉద్యోగాలు ఊడిపోయాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా మన్న మాట ఏమైందని ప్రశ్నించారు.పేదల సంక్షేమాన్ని మరిచి ఆదానీ, అంబా నీలకు లక్షల కోట్లు దోచిపెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

సెక్యులర్ భావాలు కలిగిన వారంతా ఐక్యఇండియా కూటమిలో భాగస్వాములై దేశాన్ని రక్షించుకోవా ల్సిన బాధ్యత ఉందన్నారు. అందుకోసం మే 13న జరిగే పార్లమెంటరీ ఎలక్షన్లలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను అత్యధిక ఓట్లు వేసి గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కు మార్, సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శులు కొల్లోజు రమేష్, దామెర శ్రీని వాస్, కందు కూరు రమేష్, బోయపల్లి గాలయ్య, భారత వీరస్వామి, అన రాసి శంకర్, పూలు మాటి శివ, ఆంగోతు బాలునాయక్, ధరిపేల్లి కుమార్, ఇనుముల కిరణ్, ఆరెపల్లి బాబు, రంగరాజు విజయ, నల్ల రేణుక, కొమ్మెర లక్ష్మణ్, షమీం, కరుణాకర్‌పాల్గొన్నారు.



కాశిబుగ్గ : కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ శనివారం సిపిఎం పార్టీ కరీమాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో 32,40వ డివిజన్లలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఎం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముక్కెర రామస్వామి మాట్లాడుతూ బిజెపి పార్టీ మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సష్టిస్తూ మరోసారి ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాడని ఆరోపించారు.బిజెపి మరోసారి గెలిస్తే రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చే ప్రమాదం ఉందన్నారు. 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గున్నల ప్రభాకర్, ఎండి అలాం, కవిత, లక్ష్మి, ఉపేందర్, అప్పాజీ, వాణి, రాఘవ రెడ్డి, ఇస్మాయిల్, సరితా, భాగ్య, జుబేదా, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : ఇండియా కూటమి బలపరచిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించాలని మండల కేంద్రంలో శనివారం సీపీఎం, ఆర్ఎస్‌పి వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు మాదాసి యాకూబ్, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లా డుతూ స్వదేశీజపం చేసి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా దళితులపై ఆదివాసులపై మైనారిటీ మేధావులపై హత్యలు, అత్యాచారాలు విపరీతంగా పెరిగినాయన్నారు.బీజేపీ అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి ఇండియా కూటమి బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జిల్లా రమేష్, పోడేటి దయాకర్, రంపే రాములు, రామచందర్ వామపక్ష కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ బందీఖానా నుండి దేశాన్ని రక్షించాలి : డీసీసీబీ చైర్మన్ మార్నేని



నవతెలంగాణ-ఐనవోలు

సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన బిజెపి బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే బుక్ లెట్ ను మార్నేని రవీందర్ రావు శనివారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ బిజెపి 10 ఏళ్ల పాలనలో జనం సమస్యలు పట్టించుకోలేదు. వ్యవసాయం, పరిశ్రమలు దెబ్బతిని నిరుద్యోగం పెరిగింది అని అన్నారు.అభివద్ధికి ఆమెడ దూరంలో దేశం ఉందన్నారు. అంతే కాకుండా ధరలు 300 శాతం పెంచి పేద మధ్యతరగతి ప్రజలకు బతకడం కష్టంగా మార్చారు. విద్యా వైద్యం కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడంతో సామాన్యుడు బతుకు భారంగా మారింది. దేశంలో దళిత మైనార్టీ ఎస్టీలపై మహిళలపై దాడులు పెరిగాయి. వారి సంక్షేమం మరిచారు. మోడీ పాలనలో అవినీతి పెరిగిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి రైతు భూములను లాక్కునే ప్రయత్నం చేసింది చేస్తుంది. జై కిసాన్ జై జవాన్ అంటూనే రైతులను సైనికులను బిజెపి పొట్టన పెట్టుకున్నది. పార్లమెంటు ఎన్నికలలో బిజెపి టిఆర్ఎస్ లను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యం గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి లింగయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై ఐనవోలు అభివద్ధిని మరిచిన వారు జిల్లాను ఏమి అభివద్ధి చేస్తామని ఓట్ల అడగడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ లపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కే నారాయణ రెడ్డి, గుండెకారి మహేందర్, నాయకులు గుండెకారి బాబురావు, మడిగే నాగరాజు, బొమ్మకంటి యాకయ్యమహేందర్, ఏసీ రెడ్డి రాజిరెడ్డి, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

నవతెలంగాణ-హనుమకొండ

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్నందున పోలింగ్ నిర్వహణకు అంతా సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.శుక్రవారం హైదరాబాద్ లోని ఎన్నికల కార్యాలయం నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు (కలెక్టర్లు), ఇతర ఎన్నికల అధికారులతో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన నిర్వహణ ఏర్పాట్లపై సమావేశాన్ని నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పోలింగ్ కు 78 గంటల ముందు, 48 గంటల ముందు చేయవలసిన అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, ఆదేశాలపై దష్టి సారించాలన్నారు. ఎన్నికలకు రిపోర్టులను సకాలంలో పంపించాలన్నారు. పోలింగ్ సమయం దగ్గర పడుతున్నందున వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని పేర్కొన్నారు. ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యలపై సమాధానాలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించాలన్నారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్నందున మద్యం, డబ్బు వంటివి పంపిణీ చేయకుండా వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. చెక్పోస్టుల వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధింపు ఉంటుందని అన్నారు. 48 గంటల ముందు నుండి ఎలాంటి లౌడ్ స్పీకర్లకు అనుమతించవద్దని, ఎంసీఎంసీ ద్వారా మంజూరు చేసే రాజకీయ ప్రకటనల అనుమతులు తక్షణం జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, తదితర సదుపాయాలతో పాటు పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. పోలీసు సిబ్బందితోపాటు కేంద్ర బలగాలతో పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజున ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈవీఎంలను తరలించే వాహనాలకు జీపిఎస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. పటిష్ట భద్రత మధ్య ఈవీఎంలను డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ కేంద్రాలకు, పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూములకు తరలింపుజరగాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ. భారీ, డీఆర్వో వైవి.గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, డిఆర్డిఓ నాగపద్మజ, పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల ఏఆర్వో లు డాక్టర్ కె. నారాయణ, వెంకటేష్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలో పూర్వ విద్యార్థుల 2000-2001 బ్యాచ్ కి చెందిన విద్యానికేతన్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రవి ప్రసాద్, సంధ్యారాణి ఆధ్వర్యంలో హనుమకొండ నక్కలగుట్ట లో ల్యాండ్ మార్క్ హోటల్లో కార్యక్రమం నిర్వహించుకున్నారు. విద్యానికేతన్ స్కూల్ ఉపాధ్యాయులకు సుభాషిని, సాలిన, భీమారావు, అంజనేయులు, జానీ మియా, ఘనంగా సన్మానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 24 సంవత్సరాల క్రితం విడిపోయిన మిత్రులు మళ్ళీ కలవడం సంతోషంగా ఉందని అన్నారు. తమ దగ్గర విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థులు నేడు వారు వివిధ ఉద్యోగాలలో ఉన్నత స్థానంలో ఉండడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. 2000-2001సంవత్సరంలో కలిసి స్కూల్లో జ్ఞాపకాలు నిండి ఉన్నాయని ఆనాటి విద్యార్థులను కలవడం సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని మధురానుభూతి పొందామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోవిద్యానికేతన్ విద్యార్థులు విద్యార్థినిలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ స్టేషన్ల పరిశీలన

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలను పరిశీలించిన సెక్టార్ అధికారి ఎస్ శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సరఫరా, వాటర్ సరఫరా, వీల్ చైర్లు, మరుగుదొడ్లు ఓటర్లకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా టెంట్లు, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ హేమ నాయక్, పంచాయతీ కార్యదర్శి సందీప్, బిఎల్వోలు నారగాని అనిత, దుప్పటి సంపూర్ణ పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-కమలాపూర్

మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం మండలంలోని మోడల్ స్కూల్ లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను అహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.పదవ తరగతి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ నెల 25న చివరి తేది లోపు www.tsmodelschools.com లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి



కావ్యకు మద్దతుగా సీపీఎం మహా ప్రదర్శన



నవతెలంగాణ-హసుకొండ

బీజేపీ భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేయడానికి ప్రయత్నించడం హేయమైన చర్యని రానున్నది ఇందిరమ్మ రాజ్యం అని ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ అంబెద్కర్ విగ్రహం వద్ద నుండి చౌరస్తా వరకు మహా ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, ఎం. చుక్కయ్య, టి.ఉప్పల య్యలు ప్రదర్శన అగ్ర భాగాన ఉన్నారు. సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని సిపిఎం జిందాబాద్, కడియం కావ్య కె మాన ఓటు అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శన అనంతరం చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్ లో కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థను చిన్నభిన్నం చేసిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. బీజేపీ పార్టీ భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేయడానికి ప్రయత్నించడం హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాలకు న్యాయం చేస్తుందన్నారు. వరంగల్ నగరంలో గుడిసెవాసులకు తాను అండగా ఉంటానని, భవిష్యత్ లో వారికి పట్టాలిప్పించేందుకు కషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో సిపిఎం కార్యకర్తలు, ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మతం మాటున రాజకీయం చేస్తున్న బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి. సిపిఎం రాష్ట్ర నాయకులు సారంపెల్లి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ మతం పేరుతో రాజకీయం చేస్తున్న బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని మోడీ మళ్లీ గెలిస్తే దేశం సర్వనాశనం అవుతుందని సిపిఎం రాష్ట్ర నాయకులు సారంపెల్లి వాసుదేవరెడ్డి అన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ను గెలిపించాలని సారంపెల్లి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ పాలనలో దేశం రావణకాష్టంలా మండిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని విధ్వంసం చేస్తోందన్నారు. పొరపాటున కూడా బీజేపీని మళ్లీ అధికారంలోకి రానివ్వొద్దని, రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న ఆ పార్టీని ఈ ఎన్నికల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించేందుకు ఎర్రజెండా పార్టీలు దేశవ్యాప్తంగా 28 పార్టీలతో కలిసి ఇండియా కూటమిగా ఏర్పడినట్టు చెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక 20 కోట్ల ఉద్యోగాలు ఊడిపోయాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు. రైతుల ఆదాయం పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీని గిట్టుబాటు ధర అడిగినందుకు 765 మంది రైతులని కాల్చి చంపిందన్నారు. వారి ఆగడాలను ప్రశ్నించినందుకు ప్రతిపక్ష నాయకులను జైళ్లకు పంపిస్తుందన్నారు. పేదల సంక్షేమాన్ని మరిచి అదానీ, అంబానీలకు లక్షల కోట్లు దోచిపెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులంతా రాజకీయాల్లోకి వచ్చి భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. శతకోటీశ్వరులై చట్టసభలకు పోతు న్నారన్నారు. వారు వాళ్ల సంపదను కాపాడుకోవడానికే చూస్తారు తప్ప పేదల గురించి పట్టదని చెప్పారు. అందుకే ఈ ఎన్నికల్లో పేదప్రజల పక్షాన నికరంగా పోరాడే కమ్యూనిస్టులు మద్దతిస్తున్న కడియం కావ్య ను గెలిపించాలని కోరారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం బ్రతకాలంటే బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శనలో జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, జి.రాములు, మంద సంపత్, డి తిరుపతి, దీప నాయకులు గాదె రమేష్, పెండ్యాల రవి, డి.భానునాయక్, ఓ. సాంబయ్య, జి.రమేష్, మౌనిక, వల్లెపు లింగమూర్తి, వల్లెపు రాజు, మంద మల్లేశం, నోముల కిషోర్, కంచెర్ల కుమారస్వామి, జయశ్రీ, ఎం.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



సీపీఎం బలపరిచిన కావ్య గెలుపు ఖాయం

ఐనవోలు : దేశంలో మతోన్మాద బిజెపి రాష్ట్రంలో అవినీతి టిఆర్ఎస్ పార్టీలో ఓడించి కడియం కావ్య వరంగల్ పార్లమెంటు సభ్యురాలుగా గెలవడం ఖాయం మనీ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐనవోలు మండల కార్యదర్శి కాడ బోయిన లింగయ్య అన్నారు. శనివారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, యాదవ వాడ, కుమ్మరివాడ, తెలంగాణ తల్లి విగ్రహం ఏరియా, బొడ్రాయి, మెయిన్ రోడ్డు తదితర ప్రాంతంలో కడియం కావ్య గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు కడియం కావ్య కు ఓట్లు వేసి తప్పకుండా గెలిపిస్తామని ప్రజలు నుండి మంచి స్పందన వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం రాజ్యాంగం లోని లౌకికవాదం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం సమైక్య భావన పై మోడీ ప్రణాళిక బద్ధంగా ధ్వంసం చేసుకుంటూ వస్తుందని అన్నారు. గడిచిన పదేళ్లలో విష పూరిత మతోన్మాద భావజాలతో బిజెపి దుర్మార్గపు పాలన కొనసాగించి అన్ని వర్గాల ప్రజల పైన దాడులు దౌర్జన్యాలు హత్యలు హత్యాచారాలు చేస్తూ ఈ పాలనను ప్రశ్నించిన వారిపై దేశద్రోహులుగా ముద్ర వేసి జైలలో పెట్టారని అన్నారు. మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలలో యోగి ప్రభుత్వం ఉత్తర ప్రదేశ్ సింబల్ లో ముస్లిం క్రిస్టియన్లను ఓట్లు వేయకుండా పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగించి బూతుల నుండి ఓటు హక్కును వినియోగించుకోకుండా కొట్టుకుంటూ పంపించారని ఇలాంటి దుర్మార్గులను ఓడించాలని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధిక ఆదాయంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి మేడిగడ్డ ప్రాజెక్టు లిక్కర్ అవినీతి కుంభకోణాలతో కమిషన్ల పార్టీగా బిఆర్ఎస్ మారిందని అన్నారు. బిజెపి లను ఓడించాలని లింగయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మహేందర్ గుండెకారి, కె నారాయణ రెడ్డి, బాబురావు, మడిగే నాగరాజు, గోపాల్ రావు, ఏ సి రెడ్డి రాజిరెడ్డి, యాకయ్య నర్సయ్య ప్రచారంలో పాల్గొన్నారు.

కడియం కావ్యకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

నవతెలంగాణ-హన్మకొండ

సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు స్థానం నుండి పోటీ చేస్తున్న ఇండియా కూటమి బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. శనివారం కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన హనుమకొండ జిల్లా సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంపత్ మాట్లాడుతూ మోడీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చివేస్తారని, రిజర్వేషన్లు లేకుండా చేసి, దళిత, గిరిజన, బలహీనవర్గాలు, మైనార్టీ వర్గాల వారిని మోసం చేసి వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసి వారిని కులవత్తులు చేసేవారిగా, వెట్టి చాకిరి చేసే వారిగా శ్రమ దోపిడీ చేసి బానిస వ్యవస్థను తిరిగి పునరుద్ధరించడానికి తన మాత సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలు చేయడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గత పది ఏళ్ల మోడీ హయాంలో ఆర్థిక అంతరాలు పెరిగి, సామాజిక వ్యత్యాసాలు విపరీతంగా పెరిగాయని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళిత, క్రిస్టియన్, మైనార్టీ వర్గాలపై అనేక విధాలుగా దాడులు జరుగు తున్నాయని మోడీ ప్రభుత్వం మతోన్మాద విధానాలతో కులాలు, మతాల మధ్య అంతరాలు సష్టించి విభజించి పాలిస్తుందని ఆనాడు బ్రిటిష్ వారు అవలంబించిన విధానాన్ని ఈరోజు మోడీ ప్రభుత్వం అనుసరిస్తుందని. రైతు, కార్మిక, మహిళ, యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అన్ని వర్గాల ప్రజలను తీవ్రభయభ్రాంతులకు గురిచేస్తుందని, అందుకే రాబోవు సార్వత్రిక ఎన్నికలలో కెవిపిఎస్ బిజెపి ఓటమి లక్ష్యంగా దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించే లౌకికవాద పార్టీలకు మద్దతిస్తుందని, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం లో కూడా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతిస్తుందని , అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై కడియం కావ్య చేతి గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, రామ్‌కి, గాదె రమేష్ , నవీన్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. శనివారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదోన్నతులకు ఆటంకంగా ఉన్న టెట్ పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన దష్ట్యా వెంటనే బదిలీలు, పదోన్నతులు నిర్వహించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు .అలాగే ఇటీవల ఎస్ సి టి ఈ ఉపాధ్యాయుల పదోన్నతులపై ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ మీద ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయ పోస్టులకు క్లారిఫికేషన్ ఇచ్చిన దష్ట్యా ఇంకా కొన్ని విషయాలపై ఎస్ సి టి ఈ వివరణ తీసుకోవాలని అన్నారు. అలాగే అనేక ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యం మేరకు ఎస్ సి టి ఈ ఇచ్చిన వివరణను బహిర్గతపరచకుండా ఉపాధ్యాయులను మానసిక ఆందోళనలకు గురి చేసిన విద్యాశాఖ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఉపాధ్యాయులు లక్షలాది రూపాయలు చెల్లించి టెట్ ఫీజు కట్టారని అన్నారు . గత సెప్టెంబర్ లో బదిలీ అయి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేలోగా విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ సరఫరా చేయాలన్నారు. అలాగే పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ నియమించాలని అన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బద్దం వెంకటరెడ్డి , హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు ,సి సుజన్ ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్ ,వరంగల్ జిల్లా కోశాధికారి రవూఫ్ ,జిల్లా కార్యదర్శులు సిహెచ్ లింగారావు, సిఎస్ఆర్ మల్లిక్, పాక శ్రీనివాస్ గుండు కరుణాకర్ నారా శ్రీనివాస్ కే సదానందం జి భాస్కరరావు కే రమేష్ డి రవీందర్ బి శ్రీనివాస్, కే నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కుతో రాజ్యాంగానికి రక్షణ : గాదె

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఓటుహక్కు ద్వారా రాజ్యాంగానికి రక్షణ అని భారత రాజ్యాంగం రక్షింపబడాలంటే ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రొఫెసర్ గాదే సమ్మయ్య అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటు హక్కుతో దేశ ప్రజలు నూతన విప్లవం సృష్టించాలన్నారు. 13వ తేదీన పోలింగ్ నిర్వహించబడుతుండగా దక్షిణ భారతదేశము తూర్పు పడమర భారత దేశ ప్రజల ఓటు హక్కు ద్వారా మాత్రమే వారి హక్కులను రక్షించుకోగలమని గుర్తు ఎరిగి ఎక్కువ శాతం పోలింగ్లో పాల్గొని సమర్థవంతమైన నాయకులను ఎన్నుకుంటూ దేశాన్ని కాపాడుకోవాలని కోరారు.

మరోసారి మాదిగలను మోసం మంద కృష్ణ

నవతెలంగాణ-హన్మకొండ

బీజేపీ, మందకష్ణ మాదిగలు కుమ్మక్కై మరోసారి జాతిని మోసం చేయడానికి పార్లమెంట్ ఎన్నికల్లో దళితులు క్రైస్తవులు మైనార్టీలు బీసీలను మోసం చేస్తున్నారని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ వినోద్ కుమార్ ఆరోపించారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ 1999 నుండి 2004 వరకు బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉండి ఎందుకు వర్గీకరణ చట్టం చేయలేదని ప్రశ్నించారు. బీజేపీ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వకుండా వారికి రిజర్వేషన్లు రద్దు చేసిందన్నారు.ఈ సమావేశంలో జాతీయ దళిత క్రిస్టియన్ కౌన్సిల్ జాతీయ నాయకుడు బోడ డిన్నా, కాంగ్రెస్ దళిత నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ శివ మార్కండేయ ఆలయంలో శ్రీ ఏకాదశ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు శనివారం రెండో రోజు కన్నుల పండుగగా జరిగాయి. భద్రకాళి దేవస్థానం అర్చకులు గణేష్ ఆత్రేయ శర్మ, దుర్గా సాయి శర్మ, ప్రద్యుమ్న శర్మ, అచ్యుత్ శర్మ, సాయి ప్రణీత్ శర్మ, సాయి రాజేష్ శర్మ, దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్విగ్వరణం, అగ్నిస్థాపన, బెరీతాడనం, ధ్వజారోహణం, మండల దేవతపూజనం, ఎదుర్కోలు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, తాటి రమేష్, చిందం కర్ణాకర్, గ్రామస్తులు బాసాని వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సదాశివుడు, చంద్రమౌళి, రమేష్, భక్తులు పాల్గొన్నారు.

శేఖర్ రావును కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ జిల్లా లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమితులైన నిమ్మని శేఖర్ రావును శనివారం హనుమకొండలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వీసం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తన స్వగృహంలో మర్యాదపూర్వం కలిసిన 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువా బొకేతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కానుపర్తి కిరణ్, మాజీ డివిజన్ అధ్యక్షులు ఆర్ఎల్లి వెంకట స్వామి, మాజీ ఎర్ర గుట్ట చైర్మన్ జన్ను రవీందర్, బీసీ సెల్ అధ్యక్షుడు కొండమీద సంతోష్, ఉపసర్పంచ్ బల్సుకురి శ్రీనివాస్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనపర్తి రాజు, డివిజన్ ఉపాధ్యక్షులు పుల్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం కౌకొండ గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఫోన్లో మాట్లాడి ప్రతి నాయకుడినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరినవారికి బిఆర్ఎస్ నడికూడ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో ముదిరాజ్ కుల సంగం అధ్య క్షుడు గోల్కొండ రాజు, గోల్కొండ రామన్న, లక్ష్మయ్య, గోల్కొండ శ్రీధర్, శివ, మొగిలి, గోల్కొండ సదయ్య, రాజ మొగిలి, సాంబయ్య, ప్రవీణ్, తిరుపతి, సదానందం, కుమారస్వామి, అశోక్ లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మెడిపెల్లి శోభన్ బాబు, ఎంపీటీసీ మేకల సతీష్, గ్రామకమిటి అధ్యక్షుడు ముక్కెర రాజు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, యూత్ అధ్యక్షుడు ముక్కెర శ్రీధర్, మాజీ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V, Rules 1 and 5 of C.P.C.)
IN THE COURT OF IV ADDL. JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S. NO. 88 OF 2024

Between:
Machineni Raja Rao ...Plaintiff
And
Kuruvella Srinivas ...Defendant

To,
Sri Kuruvella Srinivas, S/o. Apparao, Age: 54 Years, Occ: Private Employee, R/o.H.No. 2-2-149, Gandhi Chowk, Khammam Town and District.

Whereas the above named plaintiff have instituted a suit against you for permanent Injunction. You are hereby summoned to appear in this court in Person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit, or who shall be accompanied by some person, able to answer all such questions,on the 12th June, 2024 at 10.30 a.m. to answer the claim; and the day fixed for your appearance is appointed for the final disposal of the suit, you must be prepared to produce on that day all the witnesses upon who's evidence and all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

(By the Order of the Court)
KONDABATHULA RAMESH BABU M.A., LL.M.
S. Rama Devi, M.A., LL.M.
Erukulla Srivani M.Com., LL.M.
Advocates,
H. No. 1-7-838/1, Shanthi Nagar, Hanamakonda. Cell: 9440 301 301

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
ఆదివారం | మే 12, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షునిగా 'ఆదిమల్ల'



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బి గ్రేడ్ నియోజక వర్గ అధ్యక్షుడిగా ఆదిమల్ల చింతల్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం టీపీసీసీ కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రవణ్ నియమించగా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఆదిమల్ల చింతల్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర, జిల్లా నాయకులు చింత కుంట్ల నరేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా రాజేశ్వర్

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో మండలాధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా రాజేశ్వర్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయనతోపాటు పందిపెళ్లి చంద్రారెడ్డి, గడ్డమీది ఆంజనేయులు, జిల్లా నర్సింగరావు పది మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జంగిటి విద్యనాథ్, బాలకిషన్ గౌడ్, మాసాపేట రవీందర్ రెడ్డి, మహాత్మ చారి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రచార పర్వం... రేపు పార్లమెంట్ ఎన్నికలు

- రాజకీయ పార్టీల రహస్య మంతనాలు
- అభ్యర్థుల వ్యూహాలు ఎత్తుగడలు

నవతెలంగాణ-జనగామ

పార్లమెంట్ ఎన్నికల ప్రచారపర్వం శనివారం ఐదు గంటలకు ముగిసింది. ఎక్కడి మైకులు అక్కడ మూగబోయాయి. రాజకీయ నాయకుల ప్రత్యక్ష ప్రచారానికి తెరపడింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నాటినుండి శనివారం వరకు భువనగిరి,వరంగల్ పార్లమెంటు పరిధిలో ఆయారాజకీయ పార్టీలా నాయకులు అభ్యర్థులు జనగామ జిల్లాలోని గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రధానంగా జనగామ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రభ్యాతులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రత్యక్ష ప్రచారం ముగిసిపోవడంతో అభ్యర్థులు తమతమ పద్ధతులలో రాజకీయ పార్టీల అభ్యర్థులు తమతమ యెహోవాలతో రహస్యంగా పలువురు ముఖ్య నేతలు, శ్రేణులతో వ్యూహం, ఎత్తుగడలను అమలు చేస్తున్నారు. ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రధానంగా డబ్బు, మద్యం రహస్యంగా వినియోగించడం సర్వసాధారణమైంది. ఇదే పద్ధతిలోనే ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీ పడుతున్నారని విమర్శలు వస్తూ ఉన్నాయి. రాజకీయ పార్టీల నాయకులు నోటుకు ఓటును బానిసను చేస్తున్నారనేది వాస్తవమని పలువురు భావిస్తున్నారు.

జిల్లాలో 7,52395 మంది ఓటు హక్కు...

జిల్లా పరిధిలోని ఆయా గ్రామాల నుంచి వరంగల్, భువనగిరి పార్లమెంట్‌కు గాను 7,52,395మంది ఓటర్లు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోనున్నారు.వీరిలో మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. ఎన్నికల కమిషన్ లెక్కల ప్రకారం జిల్లాలోని ఆయా మండలాలలో 3,81,258 మంది మహిళా ఓటర్లు, 3,71,112 మంది పురుష ఓటర్లు, థర్డ్ జెండర్ 25 మంది ఓటర్లు ఉన్నారు. జనగామ జిల్లాలోని ఓటర్లు భువనగిరి, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థులకు తమ ఓటు హక్కును 869 పోలింగ్ స్టేషన్లలో సద్వినియోగం చేసుకోనున్నారు.అందులో జనగామ నియోజకవర్గంలో 278, స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో 295, పాలకుర్తి నియోజక వర్గంలో 296 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి.

భువనగిరి పార్లమెంటు పరిధి జనగామ నియోజకవర్గంలో...

భువనగిరి పార్లమెంటు పరిధిలో మొత్తం 7 నియోజకవర్గాలు ఉండగా అందులో జనగామ నియోజకవర్గం ఒకటి. ప్రత్యేకంగా జనగామ నియోజకవర్గంలో చూసినప్పుడు మొత్తం 2,42,771 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అందులో పురుషులు 1,19,491, మహిళా ఓటర్లు 1,23,270, థర్డ్ జెండర్ ఓటర్లు10 మంది ఉన్నారు. జనగామ నియోజకవర్గంలోని చేర్యాల, కొమురవెల్లి, దుల్మిట, మద్దూరు, బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల, జనగామ మండలం జనగామ టౌన్ పరిధిలోని ఓటర్లు తమ ఓటు హక్కును భువనగిరి పార్లమెంట్ అభ్యర్థికి వినియోగించుకోనున్నారు.

వరంగల్ పార్లమెంట్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో...

వరంగల్ పార్లమెంటు పరిధిలోని స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,110 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 1,25,210, మహిళా ఓటర్లు 1,28,898, థర్డ్ జెండర్ ఓటర్లు ఇద్దరు ఉన్నారు.

వరంగల్ పార్లమెంట్ పాలకుర్తి నియోజకవర్గం పరిధిలో...

వరంగల్ పార్లమెంటు పరిధిలోని పాలకుర్తి నియోజకవర్గంలో మొత్తం 2,55,514 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోనున్నారు. వీరిలో పురుష ఓటర్లు 2,16,411 మంది, మహిళా ఓటర్లు 1,29,090, థర్డ్ జెండర్ ఓటర్లు 13 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోనున్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

- జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి

నవతెలంగాణ-జనగామ

రానున్న రోజుల్లో అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఉత్తర్వుల ప్రకారం, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు శనివారం పెద్దపహాడ్, గోపారాజుపల్లి, వడ్లకొండ, చిటకోడూరు, శామీర్పేట్ పీపీసీలు, రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం, లింగాలఘనపూర్ మండలంలోని నెల్లుట్ల, పటేల్‌గూడెం పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాలు, పాలకుర్తి మండలంలోని విస్నూర్, చెన్నూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షం పడే సూచనలు ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం బస్తాలను తూకం వేసిన వెంటనే నెట్టు వేసుకొని వాటిపై టార్పాలిన్లతో రక్షణ కల్పించాలని, లారీలు వచ్చిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఈ క్రమంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఎటువంటి అలసత్వం తగదన్నారు. ఓపీఎంఎస్‌లో కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.ఈకేంద్రాల పర్యవేక్షణలో డీఎం సీఎస్ ప్రసాద్, డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా పాల్గొన్నారు.



మతతత్వ బీజేపీ నుండి దేశాన్ని రక్షించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్
- మాజీ సర్పంచ్ బక్క పుల్లయ్య

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

భారతదేశం ప్రమాదంలో ఉందని, బీజేపీ కబంధహస్తాల నుండి కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, మాజీ సర్పంచ్ బక్క పుల్లయ్య అన్నారు. శనివారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలో సీపీఎం బలపరిచిన కాంగ్రెస్ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని సీపీఎం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల వద్ద విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తామని, రాజ్యాంగాన్ని మార్చేస్తామని, బీజేపీ నాయకులు బహిరంగ సభలలో చెప్పడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ఓడించినట్లు దేశానికి అత్యంత ప్రమాదకరమైన బీజేపీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని వివరించారు. ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారదత్తం చేస్తూ దేశ సంపదను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకురావడం వలన 780 మంది రైతులు ఆత్మ బలిదానం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల నాయకులు సోమసత్యం,మాసంపల్లి నాగయ్య, ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎదునూరి మాదార్, కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు కోతి రాజు, గ్రామయూత్ అధ్యక్షులు లింగంపల్లి అశోక్, బక్కనాదం, పొన్నం సోమయ్య, కే.జగన్నాథం, జి.యాకయ్య, ఈర్ల వసంత, ఉప్పారావు, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



గడువు సరే.. ఫీజు మాటేమిటి..?

- టెట్ ఫీజు భారీగా పెంచడం పై అభ్యర్థుల ఆవేదన
- తగ్గించాలంటూ ఉన్న విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు
- స్పష్టత కోసం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల ఎదురుచూపులు

నవతెలంగాణ-తొర్రూరు

ఏండ్ల తరబడిగా ఉద్యోగాలు రాక ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం టెట్, ఆపై డీఎస్సీ నిర్వహించనున్నట్లు ప్రకటించడంతో ఆశలు చిగురించాయి. కానీ టెట్ దరఖాస్తు ఫీజు పెంపు భారీగా పెంచడం వారిని ఆందోళనకు గురిచేస్తుంది. మూడు రేట్లకు పైగా ఫీజు పెంచడంతో ఓపక్క పోటీ పరీక్షల కోచింగ్, అద్దెగదుల్లో అవస్థ పడుతున్న నిరుద్యోగులు తమపై మరింత భారం పడుతుందని చెబుతున్నారు. ఇటీవల టెట్ దరఖాస్తు గడువు పెంచుతూ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ఫీజు తగ్గింపు విషయంలోనిరుద్యోగుల వినతినిపరిగణలోకి తీసుకోకపోవడంపై పెదవి విరుస్తున్నారు.

ఫీజుల పెంపుతో నిరుత్సాహం...

టెట్ (టీచర్స్ ఎలిజిబులిటీ టెస్ట్) ఫీజు పేపర్‌కు 300 రూపాయలు, రెండు పేపర్లు రాస్తే 400 రూపాయలు చెల్లించాల్సి ఉండేది. కానీ ఈసారి ఒక పేపర్ అయితే 1000 రూపాయలు, రెండు పేపర్లు అయితే 2000 వేలు గా ఫీజు నిర్ణయించారు. దీంతో టెట్ నోటిఫికేషన్ వచ్చిందని సంతోష పడాలో... ఫీజు భారం పడిందని బాధపడాలో తెలియని పరిస్థితిలో నిరుద్యోగులు పడిపోయారు. కాగా టెట్ దరఖాస్తు గడువు ఈనెల 10వ తేదీతో ముగియగా 20వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.కానీఫీజు విషయంలో ఎలాంటి మార్పు లేకపోవడంతో ఔత్సాహిక అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఏళ్ల తరబడి శిక్షణ, పుస్తకాలు, అద్దె గదులకు వేళల్లో రూపాయలు వెచ్చించిన తమపై మరింత భారం మోపటం సరికాదని అంటున్నారు.

స్పష్టమైన ఆదేశాలేవి..?

టెట్ విషయంలో ఉపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు లేవని ఉపాధ్యాయ సంఘాల నాయకులు చెబుతున్నారు. ఎల్ఎఫ్ఎల్ (ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిఎస్ హెచ్ఎం) పేపర్-1 రాయాలా..? పేపర్-2 రాయాలా..? స్కూల్ అసిస్టెంట్లు రాసేందుకు పేపర్-2లో గణితం, సోషల్ మాత్రమే ఉన్నాయి. అలాంటప్పుడు బయాలజీ, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు గణితం పరీక్ష, సోషల్ పరీక్ష లాంగ్వేజీ ఉపాధ్యాయులు ఎలా రాస్తారనే ప్రశ్నలు వస్తున్నాయి. ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఇలా రకరకాల సందేహాలు ఉండడంతో ఉపాధ్యాయులు ఎక్కువ మంది టెట్‌కు దరఖాస్తు చేసుకోలేదు. ఈ నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ అధికారులు స్పష్టత కోసం నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్స్ ఎడ్యుకేషన్‌కి రాసిన లేఖకు సమాధానం రావాల్సి ఉంది.

అర్హులు వీరే...

టెట్ రెండు పేపర్లుగా ఉంటుంది. పేపర్-1 డీఈడీ(టిటిసి), తత్సమాన కోర్సులు పూర్తి చేసిన వారు, పేపర్-2 బీఈడీ, టిపిటి, హెచ్ పీటీ పూర్తిచేసిన వారిని అర్హులుగా ప్రకటించారు. అయితే ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌జిటి లు, ఎస్ఏలుగా పదోన్నతి పొందాలంటే పేపర్-2 రాయాలని సూచించింది. టెట్ 150 మార్కులకు నిర్వహిస్తుండగా జనరల్ కేటగిరి అభ్యర్థులు అయితే, బీసీలు 75 మార్కులు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు అయితే 60 మార్కులు సాధిస్తే క్వాలిపై అయినట్లు ప్రకటిస్తారు. ఇందులో మంచి మార్కులు సాధించిన వారికి డీఎస్సీలో 20 శాతం వెయిటేజీ లభించే అవకాశం ఉంది.

ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా నిర్వహించాలి : ఏ.మురళీకృష్ణ, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు



ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి. 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇచ్చారు. ఇప్పుడు కూడా అదే విధానం కొనసాగించాలి.

దరఖాస్తు ఫీజు తగ్గించాలి : మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు



టెట్ దరఖాస్తు ఫీజు తగ్గించి నిరుద్యోగులపై భారం పడకుండా చూడాలి. ఒక పేపర్‌కు 1000 రెండు పేపర్లకు అయితే రెండు వేల రూపాయలు నిర్ణయించడం సరైంది కాదు.ఇకనైనా ప్రభుత్వం పునరాలోచించి ఫీజు తగ్గించడమే కాక జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి.



ఎన్నికల నిర్వహణలో సమన్వయంతో పని చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్‌తో కలిసి శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎన్నికల విధులపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమనిబంధనల ప్రకారం మే 13న జరిగే ఎన్నికల నిర్వహణకు అన్ని విధాల సర్వసన్నద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ కంట్రోల్ రూం (ఐసీసీఆర్)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కంట్రోల్ రూం ద్వారా జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలను నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. జనగామలో (32), ఘనపూర్ (స్టేషన్) (35), పాలకుర్తి (36) సెక్టార్లు ఉన్నాయని వివరించారు. ఈ మేరకు ప్రతి నాలుగు సెక్టార్లకు కలిపి ఒక అధికారిని నియమించినట్లు తెలిపారు. విధుల్లో పాల్గొనే అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. అలాగే ప్రతి రెండు గంటలకోసారి ఓటరు ట్రాకింగ్ రిపోర్ట్‌ను ఇవ్వాలని ఆదేశించారు. పోలింగ్ రోజు (మే 13)న మాక్‌పోల్‌ను పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, తదితర మౌలిక సదుపాయాలను సరిచూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పుట్టెడు కష్టాల్లో సఫాయిలు
పస్తులుంటున్నాం... పట్టించుకోరా..!

- 19 నెలలుగా అందని వేతనాలు
- నిధులు లేవని చేతులు దులుపుకుంటున్న వైనం
- మండలంలో రూ 8.16 కోట్ల మేర బకాయిలు

నవతెలంగాణ-పెద్దవంగర

'పని బారెడు... వేతనం బెత్తడు'... అందికూడా అందని ద్రాక్షగానే మారింది.గ్రామపంచాయతీ కార్మికుల పరిస్థితి. దీనికి తోడు సకాలంలో వేతనాలు అందక వీరు ఎదుర్కొంటున్న కష్టాలు అన్ని ఇన్ని కాదు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో పారిశుద్ధ కార్మికులకు చెల్లించాల్సిన వేతన బకాయిలు ఏకంగా 19 నెలలుగా పేరుకుపోయాయి. కార్మికులకు వేతనాల చెల్లింపులో ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. అధికారుల లెక్కల ప్రకారం మండలంలోని జీపీ కార్మికులకు వేతనాలు సుమారు 8.16 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. రెక్కాడితే గాని డొక్కాడని జీపీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే అరకొర వేత నాలే, అయినా అవి కూడా సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో కార్మికులు తమ కుటుంబాన్ని పోషించుకోవడానికి రోడ్డు మీద పడాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. అధిక వడ్డీకి అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమకు జీతాలు చెల్లించాలని వేడుకుంటున్నారు.

20 పంచాయతీల్లో 69 మంది...

జిల్లాలోని పెద్దవంగర మండలంలో మొత్తం 20 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 69 మంది మల్టీపర్పస్ కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు.ఇందులో పారిశుధ్య కార్మికులు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు, ఎలక్ట్రీషియన్లు, వాటర్ మెన్లు, డ్రైవర్లు ఉన్నారు. నూతన సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పంచాయతీ సిబ్బందికి రూ.1000 వేతనం పెంచుతున్నట్లు అప్పట్లో సీఎం కేసీఆర్ ప్రకటించారు. వేతనాల పెంపుతో కార్మికులు సంతప్తి చెందలేదు. నూతన పంచాయతీ రాజ్ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కొత్త పంచాయతీల ఏర్పాటు, జనాభా ప్రతిపాదికన పారిశుధ్య కార్మికుల నియామకం, వేతనాల పెంపు వంటి పరిణామాలు జరిగాయి. పంచాయతీల్లో డ్రెయినేజీలు, రోడ్లు శుభ్రం చేయడం, ఎవెన్యూ ప్లాంటేషన్‌కు నీళ్ల పట్టడం, గుంతలు తవ్వడం వంటి తదితర పనులు జీపీ కార్మికులే చేస్తున్నారు. నానాటికీ పెరుగుతున్న నిత్యావసరాలు, కూరగాయల ధరలు, ఇతర ఖర్చులతో పంచాయతీ కార్మికులు అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు సకాలంలో వేతనాలు అందకపోవడం వల్ల నానావస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ ఉద్యోగాలను వెంటనే క్రమబద్ధీకరించి, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

పోచంపల్లి కార్మికులకు 19 నెలలుగా జీతాలు లేవు....


మండలంలోని పోచంపల్లి గ్రామంలో 8 మంది పారిశుద్ధ కార్మికులు ఉన్నారు. గ్రామ జనాభా సుమారు 2 వేల పైచిలుకు. వీరిలో గత పాలకుల నిర్లక్ష్యం, తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడడానికి ముందు నుంచే గ్రామంలో 8 మంది జీపీ కార్మికులు కొనసాగుతున్నారు. ఆ తదుపరి పోచంపల్లి గ్రామం నుండి పడమటితండా, రాజామాన్ సింగ్‌తండా నూతన గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. ఆ గ్రామ పంచాయతీలకు వీరిలో కొంత మందిని కేటాయించగా, తండా వాసులు అడ్డుకోవడంతో అప్పటి నుంచి నేటి వరకు పోచంపల్లి గ్రామంలో 8 మంది కార్మికులు కొనసాగుతున్నారు. వీరికి జీతం చెల్లించడం పంచాయతీ కార్యదర్శికి పెద్ద సవాల్ గానే మారింది. గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు అక్టోబర్ 2022 నుండి వేతన బకాయిలు చెల్లించాల్సి ఉంది. కాగా 19 నెలలుగా జీతాలు అందక పోవడంతో అవస్థలు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి, తమకు జీతాలు చెల్లించాలని వేడుకుంటున్నారు. కాగా కాన్వాయిగూడెం సిబ్బందికి 13 నెలల జీతం చెల్లించాల్సి ఉంది.



మండలంలో 8.16 కోట్ల వేతన బకాయిలు...

మండలంలో 29 వేల పైచిలుకు జనాభా కలదు. 20 గ్రామాల్లో మొత్తం 69 మంది పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారు. వీరికి ఒక నెల వేతనాల చెల్లింపు కోసం సుమారు 5. 87 లక్షలు నిధులు అవసరం. కానీ మండల వ్యాప్తంగా ఏప్రిల్ నెల వరకు 139 నెలల వేతన బకాయిలు చెల్లించాల్సి ఉండగా, 8.20 కోట్ల రూపాయలు మండలంలోని పారిశుద్ధ కార్మికులకు వేతనాలు చెల్లించాల్సి ఉంది.

జీతాలు వెంటనే విడుదల చేయాలి : ఓరుగంటి సోమనర్సయ్య, (కారోబార్-పోచంపల్లి)



జీపీ కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలి. కార్మికులకు ఇచ్చే వేతనాలు సకాలంలో చెల్లించని కారణంగా గ్రామ పంచాయతీ కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో అప్పుల పాలవుతున్నాం. గత 19 నెలల నుంచి మాకు జీతాలు రావడం లేదు. అక్టోబర్ 2022 నుండి జీతాలు రావాలి. గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు నెలనెలా చెల్లించేలా అధికారులు చొరవ తీసుకోవాలి.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి : కసిరబోయిన కుమారస్వామి (సీఐటీయూ మండలాధ్యక్షుడు-పెద్దవంగర)



జీవో నెంబర్ 51 ప్రకారం మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మున్సిపల్ కార్మికుల మాదిరిగానే తమకూ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, కారోబార్, బిల్‌కలెక్టర్ వంటి ఉద్యోగాల్లో పంచాయతీ కార్మికులకు అవకాశం కల్పించాలి. తమను పర్మినెంట్ చేయడంతో పాటుగా, కారోబార్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి.

నిధులు లేకపోవడం వల్లే : వేణుమాధవ్ (ఎంపీడీవో-పెద్దవంగర)



జీపీ కార్మికుల వేతనాల పెండింగ్ వాస్తవం. ఈ విషయం నాదష్టికి వచ్చింది. బదిలీల్లో భాగంగా ఇటీవలే మండలానికి ఎంపీడీవోగా వచ్చాను. సుమారు గత రెండేళ్లుగా రాష్ట్ర ఆర్థిక నిధులు రాకపోవడం, కేంద్ర ఆర్థిక నిధులతో కరెంట్ బిల్లులు, ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపు శానిటేషన్ పనులు చేపడుతున్నాం. కొన్ని గ్రామపంచాయితీల్లో అందుబాటులో గల నిధులు నుండి సిబ్బంది పెండింగ్ వేతనాలు చెల్లించడం జరుగుతుంది. ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి సిబ్బంది జీతాల చెల్లింపుకు ప్రత్యేక చొరవ చూపుతాం.

ఎన్నికల సామాగ్రి పంపిణీలో అలసత్వం వద్దు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికల సామాగ్రి పంపిణీలో అలసత్వం వహించకూడదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం ఈవీఎం, వివిపాట్‌ల పంపిణీ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికలకి సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 869 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియపై ఎక్కడా కూడా ఎటువంటి నిర్లక్ష్యం, అలసత్వం తగదన్నారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్‌లపై స్టిక్కర్లను జాగ్రత్తగా అతికించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఆయా సెక్టార్ కు చెందిన పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ అధికారులకు సామగ్రి పంపిణీ, బందోబస్తుతో ఈవీఎంలు, వీవీప్యాట్ లను కేటాయించిన వాహనాల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా సకాలంలో చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏఆర్వో, ఆర్డిఓ డి.కొమురయ్య, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

3వ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి : కలెక్టర్

3 వ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శనివారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జనగామ జిల్లాకు సంబంధించి భువనగిరి-14, వరంగల్ -15 (ఎస్సీ), పార్లమెంట్ నియోజకవర్గ అసెంబ్లీ సెగ్మెంట్లకు 3వ ర్యాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా ఈనెల 13వ తేదీన జరిగే పోలింగ్ నేపథ్యంలో పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య, జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రన్వీర్ చంద్ సమక్షంలో చేపట్టగా జనగాం, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు రిజ్వాన్ భాషా షేక్, భవేష్ మిశ్రా, సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు.

రెండవ ర్యాండమైజేషన్‌లో సిద్ధంచేసిన ఎన్నికల పోలింగ్ అధికారులను జనగామ జిల్లాలోని 869 పోలింగ్ కేంద్రాలకు మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టి ప్రొసైడింగ్ అధికారులు, సహాయ ప్రొసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులను పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయింపులు జరిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, నాలుగు జిల్లాల ఎన్ఐసి అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
మహబూబాబాద్
ఆదివారం | మే 12, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ-పెద్దవంగర

బీఆర్‌ఎస్‌కు చెందిన పెద్దవంగర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, బీఎస్పీ నాయకులు, పడమటి తండా బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు యాదవ్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, బానోత్ విజయ సోమన్న, ఎర్ర సబిత వెంకన్న, బోనగిరి లింగమూర్తి, బోగోజు సురేష్, బోగోజు రత్నవిలాచారి, సోమయ్య, నరేంద్ర చారి, రాంపాక అనిల్, సాగర్, చిలుక మల్లేష్, రాంపాక సతీష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

బలరాం నాయక్ గెలుపుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

- సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు



నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి నిర్మల తిలక్ బాబు అన్నారు. శనివారం మండలంలోని నైనాల ఉపాధి హామీ కూలీల వద్ద, మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాజీ మండల సీఐటీయూ కార్యదర్శి పెరుమల్ల బాబు గౌడ్, బాణాల యాకన్న, తోట శీను, బత్తిని వెంకన్న, తోట నరసయ్య, రామరాజు, సమ్మయ్య, వెంకన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్‌లో వర్గ పోరు

- ఇరువర్గాల మధ్య ఘర్షణ - నాయకులపై కేసు నమోదు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని మడిపల్లి గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి గురువారం రాత్రి ప్రచార కార్యక్రమాన్ని మడిపల్లి గ్రామంలో నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మహంకాళి సాయిమల్లు అనే వ్యక్తిపై గ్రామానికి చెందిన మరొక వర్గం నాయకులు దాడి చేశారు. ఈ దాడిలో సాయి మల్లు తలకాయకు గాయంకాగా తొర్రూర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా గురువారం రాత్రి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు.

వర్గ పోరు మొదలైంది ఇలా....

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నువ్వా నేనా అనే రీతిలో పోటీ పడగా పాలకుర్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి దయాకర్ రావు ఓడిపోగా పాలకుర్తి ఎమ్మెల్యేగా మామిడాల యశస్విని రెడ్డి గెలుపొందారు. దీంతో గ్రామానికి చెందిన రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి గతంలో బీఆర్‌ఎస్ పార్టీకి పనిచేసి గత నాలుగు రోజుల క్రితం కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఎంపీ ఎలక్షన్లలో ప్రచారం నిర్వహిస్తుండగా అంతా తానై చేస్తుండడంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో మేము చేసిన ఫలితం లేకుండా పోతుందని బాధతో కొంతమంది కార్యకర్తలు బాధపడుతుండగా పుండులో కారం చల్లినట్లుగా ఈ వర్గం దాడి చేసినట్లు గ్రామంలో పాత కాంగ్రెస్ కార్యకర్తలు బాధపడుతున్నారు.

నాయకులపై కేసులు నమోదు....

గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మహంకాళి సాయిమల్లుపై దాడి చేసిన ఘటనలో ఐదుగురుపై కేసు నమోదైనట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. వారిలో బంధు అమరేందర్, వేల్పుల వెంకటస్వామి, మహంకాళి సంపత్, రామ సాయం కృష్ణ కిషోర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



బీఆర్‌ఎస్ కార్నర్ మీటింగ్‌కు వెళ్లి వస్తూ.. అనంతలోకాలకు...

- రోడ్డు ప్రమాదంలో మండల వాసి దుర్మరణం

నవతెలంగాణ-పెద్దవంగర

బీఆర్‌ఎస్ కార్నర్ మీటింగ్‌కు వెళ్లి వస్తూ.. మండల వాసి అనంత లోకాలకు వెళ్లాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన చింతం సమ్మయ్య-శారద దంపతులకు ఇద్దరు కుమారులు సాయి కుమార్, జశ్వంత్ (15) సంతానం. వారు తమకున్న కొద్దిపాటి పొలం సాగు చేసుకుంటూ.. జీవనం సాగిస్తున్నారు. జశ్వంత్ శుక్రవారం రాత్రి తొర్రూరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సుధీర్ కుమార్ హాజరైన బీఆర్‌ఎస్ కార్నర్ మీటింగ్‌కు గ్రామస్తులతో కలిసి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో నాంచారి మడూర్ శివారులో రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఎంజీఎంకు తరలించగా, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. జశ్వంత్ ఇటీవలే పదో తరగతి పూర్తి చేసి, 8.7 జీపీఏ సాధించాడు. చదువులో ఎప్పుడూ ముందుండే వాడని, కొడుకు ఆకస్మిక మరణం తట్టుకోలేక తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబానికి నాయకులు ఆర్థిక సాయం అందించి, ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట మృతుల బంధువుల ధర్నా

తొర్రూరు : జశ్వంత్ మృతికి కారకులైన వారికి పోలీస్ వారు సహకరిస్తున్నారని ఆరోపిస్తూ తమకు న్యాయం జరుగడం లేదని మృతుని బంధువులు మృత దేహంతో తొర్రూరు పోలీస్ స్టేషన్ ఎదుట శనివారం సాయంత్రం ధర్నాకు దిగారు. ప్రమాదానికి కారకులైన ఠాకూర్ సత్యనారాయణపై కేసు నమోదు చేశామని మీకు తప్పకుండా న్యాయం జరుగుతుందని పోలీసులు హామీ ఇవ్వడంతో బాధితులు వెళ్లిపోయారు.

బస్సు యాత్రను అడ్డుకోవడం పిరికి పందల చర్య

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ డెమొక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్రను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అడ్డుకున్న హిందుత్వం మతోన్మాదులపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తుంటే జీర్ణించుకోలేని అరాచక శక్తులు హిందుత్వం ముసుగుతో ఆకునూరి మురళి ఉపన్యాసాన్ని అడ్డుకోవడం అప్రజాస్వామికమని అన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులలో భాగంగా ప్రతి వ్యక్తి తనకు నచ్చిన రాజకీయ విషయాలు చర్చించే హక్కును కాలరాస్తున్న బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ శక్తుల ముందస్తు కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని రవి అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి కే.భాస్కర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య, మండల నాయకులు ఆవుల కట్టయ్య, అలకొండ్ల కొమరయ్య, నేరేళ్ల బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మరిపెడ

మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరం నందు ప్రవేశాల కొరకు ఈ నెల 31 వరకు ఆన్లైన్ ద్వారా విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మరిపెడ మోడల్ స్కూల్/కళాశాల ప్రిన్సిపల్ ఎలియట్ ప్రేమ్ కుమార్ శనివారం తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ దగ్గరలోని మీ సేవ కేంద్రంలో లేదా ఆన్లైన్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి గ్రూప్ నందు మెరిట్, రిజర్వేషన్‌ల అనుసరించి సీట్లు కేటాయించబడునని తెలిపారు. ప్రవేశాల కొరకు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవడానికి తుది గడువుగా నిర్ణయించినట్లు ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ తెలిపారు.

ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్పీ











నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్ నుండి వీఎన్‌ఆర్ గార్డెన్ వరకు పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పారా మిలిటరీ బలగాలతో కలిసి పట్టణంలోని నెహ్రూ సెంటర్, అండర్ బ్రిడ్జి, స్టేషన్ రోడ్డు, పోస్ట్ ఆఫీస్, బస్టాండ్ మీదుగా నర్సంపేట బైపాస్ మీదిగా ఈ ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైనీ ఐపీఎస్ పండరి చేతన్, మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు, సీసీఎస్ డిఎస్పీ మోహన్, ఎస్బి సీఐ బాలాజీ వంప్రసాద్, మహబూబాబాద్ సబ్ డివిజన్ అధికారులు సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడెన్స్ ప్రకారం పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తారని తెలిబీవరు.పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్రమ మద్యం, నగదు రవాణాకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

మరిపెడ : మరిపెడ పట్టణంలో పారా మిలిటరీ బలగాలతో కలిసి పట్టణంలోని స్థానిక వంటి కొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాలు నుండి రాజీవ్ గాంధీ సెంటర్, పోలీస్ స్టేషన్, కార్గిల్ మీదుగా లక్ష్మ రెడ్డి ఫంక్షన్ హాల్ వరకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వమించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడెన్స్ ప్రకారం పోలీస్ అధికారులు సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ,ట్రైనీ ఐపీఎస్ పండరి చేతన్,అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, తొర్రుర్ డిఎస్పీ సురేష్, సీసీఎస్ డిఎస్పీ మోహన్, ఎస్‌బి సీఐ బాలాజీ వరప్రసాద్, సీఐ హత్తిరాం నాయక్, ఎస్ఐలు తాహేర్ బాబా, తొర్రుర్ సబ్ డివిజన్ సిఐలు ఎస్సైలు, సంతోష్, విజయరామ్, ఝాన్సీ, కేంద్రబలగాల సిబ్బంది పాల్గొన్నారు.

తొర్రూరు : పట్టణ కేంద్రంలో డీఎస్పీ సురేష్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం పోలీస్ కవాతు నిర్వహించారు. పాల కేంద్రం, ఆర్టీసీ బస్ డిపో, బస్టాండ్, గాంధీ సెంటర్, అన్నారం రోడ్డు, కూరగాయల మార్కెట్ మీదుగా భారీ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సురేష్ మాట్లాడుతూ ఎన్నికలలో భాగంగా ప్రజలు ఏలాంటి భయందోళనకు గురికాకుండా ఓటింగ్‌లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్‌ఎస్సైలు జగదీష్, ఎస్సై రాజు,నెల్లికుదురు ఎస్ఐ క్రాంతి కిరణ్, పెద్దవంగర ఎస్సై మహేష్ పాల్గొన్నారు.

బయ్యారం : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు మండలంలో శనివారం కవాతు నిర్వహించారు. ట్రైనీ ఐపీఎస్ చేతన్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు పురవీధుల్లో కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చట్టవిరుద్ధమైన కార్యక్రమాల సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సీఐ రవికుమార్, ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.

గార్ల : ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల లో ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు ప్రజలు సహకరించాలని గార్ల-బయ్యారం సిఐ రవికుమార్ కోరారు. జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిపేందుకు శనివారం పట్టణంలోని పలు విధులలో పోలీస్‌ల అధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ స్టేషనుల వద్ద ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా పోలీస్ సిబ్బందికి రాజకీయ పార్టీలు, ఓటర్లు సహకరించాలని కోరారు.

శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎస్సై జీనత్ కుమార్, పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించి దేశాన్ని రక్షించండి

- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబాబాద్

మతోన్మాద బీజేపీని ఓడించి దేశాన్ని రక్షించండి... లౌకిక శక్తుల్ని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. శనివారం మహబూబాబాద్ టౌన్ సెంటర్లో ఇండియా కూటమి బలపరుస్తున్న మహబూబాబాద్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం మెయిన్ రోడ్‌లో బస్టాండ్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు విస్తృతంగా నిర్వహించారు. ఈ ప్రచారంలో సాదుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గతపది సంవత్సరాలు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం చలాయించిన బీజేపీ, బీఆర్‌ఎస్ 90శాతం జనాభా ఉన్న బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా సామాజికంగా అణిచివేయడం జరిగిందని విమర్శించారు. 140 కోట్ల మంది ప్రజల కడుపులు కొట్టి ప్రజా సంపద జాతీయ సంపాదను కార్పొరేట్ సంస్థలకు కడుపులు నింపడానికి క్రిస్టియన్ మైనార్టీ అనే విద్వేషాలను రెచ్చగొడుతున్నారని అన్నారు. బీజేపీ మూడవసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తామని రాజ్యాంగాన్ని మార్చేస్తామని బీజేపీ పెద్దపెద్ద నాయకులు బహిరంగ సభలో చెప్పడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన ఘనత మోడీదే అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకురావడం వలన 780 మంది రైతులు ఆత్మ బలిదానం చేశారని దుయ్యబట్టారు. రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు రక్షించబడాలంటే మూడవసారి బీజేపీ అధికారంలోకి రాకూడదని చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, కుర్ర మహేష్, పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల రాజు, చీపిరి యాకయ్య, చాగంటి భాగ్యమ్మ, యమగాని వెంకన్న, బానోతు వెంకన్న, తోట శ్రీనివాస్, బూర్గుల లక్ష్మణ్, మచ్చ వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీని బొంద పెడితేనే బతుకులు బాగుపడతాయ్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య



నవతెలంగాణ-మరిపెడ

కేంద్రంలో 10 ఏడ్లు పాలిస్తున్న నరేంద్ర మోడీ మళ్ళీ గెలిస్తే దేశాన్ని సర్వనాశనం చేస్తారని ఫాసిస్ట్ విధానాన్ని అమలు చేస్తున్నారని, కులాలను మతాలను ప్రాంతలను విడదీస్తూ లౌకిక ప్రజాస్వామ్యకే వ్యవస్థపై ముప్పు పొంచి ఉందని ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని పెంచుతున్నారని, మత విధానాలను అమలు చేస్తున్న బిజెపినీ ఈ పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని, లౌకిక ప్రజాస్వామ్య వాదులను ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి సీపీఎం, సీపీఐ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య పిలుపు నిచ్చారు. శనివారం మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో సిపిఎం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న అలవాల వీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మిస్తామని చెప్పిన బిజెపి, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు నిరుద్యోగ యువకులకు మొండి చేయి చూపారని ఎద్దేవా చేశారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని, ప్రతి ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పి గద్దెనెక్కిన బిజెపి ఇవ్వాలా దేశాన్ని నిట్ట నిలువునా పెట్టుబడుదారులకు అమ్ముకుంటుందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి కొమ్ముగాస్తు అవసరం వచ్చినప్పుడల్లా వారి వ్యతిరేకంగా మాట్లాడిన ప్రజలను మోసం చేసిందన్నారు. బీఆర్‌ఎస్ వల్లనే ఈ దేశంలో నరేంద్ర మోడీ అమలు చేస్తున్నారని తెలిపారు. ఆ పార్టీ పట్ల ప్రజలు విశ్వసనీయతను కోల్పోయి అధికారం కోల్పోయిందని వీరయ్య పేర్కొన్నారు. 2004లో వామపక్షాల సహకారంతో యూపీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలే నేటికీ ఈదేశంలో రక్షణగా ఉన్నాయని పేర్కొన్నారు. అత్యధికంగా లాభాల్లో ఉన్న ఎల్ఐసిని అమ్మచూపారని, గ్రామీణ ఉపాధి హామీ పథకం రావడంతో నూటికి 70 శాతం మంది వ్యవసాయ కూలీలు ఉపాధి కూలీలకు ఉపాధి దొరుకుతుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిందన్నారు. 100 రోజులు దొరకవలసిన పనిని 80 రోజులకు తగ్గించారని విమర్శించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే జాతీయ గ్రామీణ ఉపాధి పనులకు రోజుకు 400 రూపాయలు ఇచ్చే విధంగా వామపక్ష పార్టీలు పోరాడుతాయని తెలిపారు. సిపిఎం, సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గండి వీరభద్రం, సిపిఎం నాయకులు కొయ్యడ రామయ్య, వీరింకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-బయ్యారం

మండలంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా హరి నాయక్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణ కొరకు ఇండియా కూటమిని గెలిపించాల్సిన అవసరం ఉందని, అందుకే మహబూబాబాద్ నుండి ఇండియా బ్లాక్ అభ్యర్థి బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కొరకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. బిజెపి పార్టీని గెలిపిస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దుచేసి దేశంలో నియంతృత్వ పాలనను చట్టబద్ధం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశచరిత్రలో ఒక్క పరిశ్రమలు కూడా స్థాపించకుండా, ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటుపరం చేసిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. పేదలు, దళితులు గిరిజనుల పట్ల ఆయన చాతిలో ఒక్క ఇంచు కూడా స్థానం లేదని అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపించకుండా గిరిజలకు ఉపాధి లేకుండా చేశారని అన్నారు. ఆ పార్టీ ఎంపీ ఆనంద్ కుమార్ హెగ్డే 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బహిరం గంగానే అంటున్నారని అన్నారు. ఆర్థిక సంఘం చైర్మన్ కూడా ఇదే విషయాన్ని చెప్పారని తెలిపారు. మొన్న జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి ప్రధాన కార్యదర్శి దుష్యంత్ కుమార్ కూడా రాజ్యాం గాన్ని రద్దు చేస్తే తప్పేంటి అని అన్నారని తెలిపారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని రద్దుచేసి జమిలి ఎన్నికల పేరుతో దేశంలో నియంతృత్వ పాలన తీసుకోరావాలని మోడీ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి అధికారంలోకి వస్తే దళితులు, గిరిజనులు పేదలకు రిజర్వేషన్లను రద్దుచేసి విద్యా ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తారని తెలిపారు. అందుకే బలహీన వర్గాల ప్రజలు ఎవరు కూడా బీజేపీ పార్టీకి ఓటు వెయ్యొద్దు అని పిలుపు నిచ్చారు. పదేళ్ల కాలంలో రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికార దుర్వినియోగం చేసి నియంత్రత పాలనను కొనసాగించిందన్నారు. 1976లో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చి వారి అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేసిందని గుర్తు చేశారు. అందుకే ఈ సారి గిరిజనులు, దళితులంతా బలరాం నాయక్‌ను ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో భూక్యా వెంకటేశ్వర్లు, శోభన్ నాయక్, బద్రు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఉక్కు కర్మాగారం నిర్మించి తీరుతాం

- ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్

నవతెలంగాణ-గార్ల

పార్లమెంట్ ఎన్నికలలో మానుకోట ఎంపి అభ్యర్థిగా ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపిస్తే బయ్యారంలో ఉక్కు కర్మాగారం నిర్మించి తీరుతాం అని ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ లు అన్నారు. ఇండియా కూటమి మానుకోట ఎంపి అభ్యర్థి బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం అధ్వర్యంలో శనివారం 500 పైగా ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్దానిక నెహ్రూ సెంటర్‌లో జరిగిన ముగింపు సభలో వారు మాట్లాడుతూ పదేండ్ల బిజెపి, బీఆర్‌ఎస్ పాలనలో అటూ దేశం, ఇటు రాష్ట్రం పూర్తిగా వెనుక బడిందని, ప్రజల సమస్యలను గాలికి వదిలేసి బిజెపి దేశభక్తి పేరుతో, బీఆర్‌ఎస్ ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టారని విమర్శించారు.బలరాం నాయక్ ఎంపిగా ఉన్న సమయంలో గార్ల మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని, పలు రైళ్ల నిలుపుదలకు కృషి చేశామని చెప్పారు.ఈ ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే సీతారాం ప్రాజెక్టు కాలువ నీటిని గార్లకు తరలించి రైతులకు సాగునీటిని అందిస్తామని, రాంపురం చెక్ డ్యాం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని, ఈ ప్రాంతంలో మహిళలకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. బలరాం నాయక్ గెలుపునకు వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీల శ్రేణులు కృషి చేయాలని కోరారు. ముందుగా ద్విచక్ర వాహనాల ర్యాలీ పెద్ద కిష్టాపురం, చిన్న కిష్టాపురం, సత్యనారాయణపురం, గుంపెళ్లగూడెం, ముల్కనూరు మీదుగా గార్ల పట్టణ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి బట్టు నాగరాజు, జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు ధనియాకుల రామారావు, కట్టె బోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, అయా పార్టీల నాయకులు గుండా వెంకటరెడ్డి, భూక్య హరి నాయక్, మాళోత్ వెంకట్ లాల్, బి.నాగేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, జె.వెంకన్న, గోవింద్, జి.శ్రీను, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించండి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద ఫాసిస్టు బిజెపిని ఓడించాలని, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గానికి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల అభ్యర్థి మోకాళ్ల మురళి కృష్ణను గెలిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న పిలుపు నిచ్చారు. మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని, ఉపాధి హామీ కూలీలతో ప్రచారం, మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేసముద్రం సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి అన్నారపు హనుమంతు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ మతోన్మాద బిజెపి గత పది సంవత్సరాల పాలనలో రైతు కార్మిక ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదనంతా కట్టబెట్టిందని అన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి, ప్రజల మధ్య చిచ్చు పెట్టి ప్రజల మధ్య అనేక వైశమ్యాల్యను సృష్టించి రెచ్చకొడుతుందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు కూడా దోపిడి వర్గాల కొమ్ము కాసేవేనని విమర్శించారు. ఐదు దశాబ్దాలుగా ప్రజా సమస్యల పరిష్కారంకై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అనేక ప్రజా పోరాటాలను నిర్వహించిందని, ఇలాంటి విప్లవ పార్టీల అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళీ కృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న, సబ్ డివిజన్ నాయకులు బట్టు వెంకన్న, చిట్టిమల్ల అశోక్, బబ్బురి వెంకన్న, చంద్రమౌళి, నాగరాజు, భాస్కర్, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం మే 12, 2024 www.navatelangana.com

బీజేపీని మట్టికరిపించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గోవిందరావుపేట



దేశానికి ప్రజల జీవన మనుగడకు అత్యంత ప్రమాదకరమైన మతోన్మాద బీజేపీనిపార్లమెంటు ఎన్నికల్లో మట్టి కరిపించాలని సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు అంబాల మురళి అన్నారు. శనివారం మండలంలోని పస్రా గ్రామంలో సుందరయ్య కాలనీ వాసులు కాంగ్రెస్ గెలుపు కోసం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ దేశ ఉనికి కోసం బిజెపితో ప్రమాదం ఉండటంతో కాంగ్రెస్‌తో దోస్తీ చేస్తున్నామని, కాంగ్రెస్ గెలుపు కోసం ప్రజలు సహకరించి దేశ సుస్థిరతను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో మరో సీనియర్ నాయకుడు ఉపేంద్ర చారితో పాటు సుందరయ్య కాలనీవాసులు ప్రచారంలో పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాల్లో సీపీఐ(ఎం), కాంగ్రెస్ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-ములుగు



కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం ఏజెన్సీ గ్రామాల్లో రాయినిగూడెం, పంచో తకులపల్లి, కొత్తూరు గ్రామాలలో శనివారం సీపీఐ(ఎం), కాంగ్రెస్ పార్టీల అధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి లోతట్టు గ్రా మాల అభివద్ధి కమిటీ అధ్యక్షులు దండు అశోక్, సీపీఐ (ఎం) ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ములుగు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ప్రజా సంఘాల జేఏసీ నాయకులు ముంజాల బిక్షపతిగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, నాయకులు పాల్గొన్నారు.



ఇసుక లారీ ఢీకొని ఇద్దరు మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆర్టీసీ బస్ కోసం వేచి చూస్తున్న ప్రయాణికులపైకి ఇసుక లారీ దూసుకు వెళ్లడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూర్ నగర్ బస్టాండ్ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి ఏరియాలోని ఓసీ 3వ గనిలో గల ఎస్వీఈసీ కంపెనీలో కాంట్రాక్ట్ వర్కర్స్‌గా పని చేస్తున్న గవర ముసలి నాయుడు, వాకిటి సత్యనారాయణ, గార అప్పల నాయుడుతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు ఈ నెల 13న ఆంధ్రప్రదేశ్ లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసేందుకు తమ స్వంత గ్రామాలకు వెళ్లేందుకు భూపాలపల్లి మునిసిపల్‌లోని మంజూర్‌నగర్ బస్టాఫ్ వద్ద బస్ కోసం వేచి చూస్తున్నారు. కాగా అదే సమయంలో ఇసుక లోడ్‌తో టిప్పర్ లారీ భూపాలపల్లి గుండా పరకాల వెళ్తున్న క్రమంలో మంజూర్ నగర్ బస్టాఫ్ వద్ద ఒక్క సారిగా అదుపు అదుపుతప్పి ప్రయాణికుల పైకి దూసుకెళ్లింది. దీంతో అక్కడే ఉన్న ప్రయాణికుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు వ్యక్తుల్లో ఇద్దరు వ్యక్తులు గవర ముసలినాయుడు, వాకిటి సత్యనారాయణలు అక్కడికక్కడే మతి చెందగా మరొక వ్యక్తికి చేయి, కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి.. మరో ఇద్దరికి స్వల్ప గాయాలతో బయట పడ్డారు. దీంతో విషయం తెలుసుకున్న డీఎస్పీ సంపత్‌రావు, సిఐ నరేష్‌కుమార్, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మతి చెందిన వ్యక్తులతో పాటు గాయాలైన వ్యక్తులను చికిత్స నిమిత్తం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. దీంతో భూపాలపల్లి పోలీసులు ఘటనకు సంబందించిన వివరాలను సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

తీరనున్న పీవీనగర్ గిరిజనుల దాహం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యుర్ గ్రామపరిధిలోని పీవీనగర్ గిరిజన తండాలో కొన్ని నెలలుగా తాగునీటి సమస్య తలెత్తడంతో ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎంపీటీసీ ఏనుగు నాగరాణి లక్ష్మీ నారాయణ ఇటీవల జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పివినగర్ తాగునీటి సమస్యను తీర్చాలని, ఒక బోర్ వేయాలని సభ దష్టికి తీసుకపోయారు. ఈ నేపథ్యంలో 2023-24 ఆర్థిక ప్రణాళికల సంఘం నిధుల నుంచి రూ.2లక్షలతో ఒక బోర్ మోటార్ అధికారులు మంజూరు చేశారు. ఇటీవల బోర్ వేశారు. త్వరలో ప్రారంభించి గిరిజనులకు నీటి సరఫరా చేస్తామని ఎంపీటీసీ తెలిపారు. దీంతో గిరిజనులు ప్రజా ప్రతినిధులకు,అధికారులకు కతజ్ఞతలు తెలిపారు.



కాంగ్రెస్ పార్టీలో 'బండి రాజయ్య' చేరిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి, మంథని మార్కెట్ మాజీ డైరెక్టర్, కాళేశ్వరం మాజీ డైరెక్టర్ బండి రాజయ్య, బీఎస్పీ నాయకుడు రాగం ఐలయ్య యాదవ్, యువ నాయకుడు బండి రణధీర్‌రావుతో పాటు పలువురు శనివారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్‌రావు, గ్రామ అధ్యక్షుడు చెంద్రయ్య,బండి స్వామి, ఇందారపు చెంద్రయ్య, దన్నపనేని సురేష్‌రావు, బొబ్బిలి రాజుగౌడ్, ఆర్ని ఉదయ్, బొబ్బిలి నరేశ్, ఇందారపు ప్రభాకర్, గణేష్, సజన్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ చేరిక

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని రాపల్లికోట గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు తడకల రమ లక్ష్మీ నరసయ్య శనివారం జెడ్పీటీసీ అరుణ-శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీతో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదావరిఖని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ స్వగహంలో బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం మాజీ దేవస్థాన కమిటీ ఛైర్మన్, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, మాజీ కాళేశ్వరం ఉప్ప సర్పంచ్ సుల్తాన్, మాజీ ఆదర్శ రైతు కంకణాల బాపు, యువజన నాయకులు వెన్నపురెడ్డి రంజిత్‌రెడ్డి, సమ్మయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ బందేల సత్తమ్మా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు ,సీనియర్ నాయకులు మాడుగుల పవన్ శర్మ షకీల్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నిట్టూరి నగేష్, కొండ్రా రాజశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని రాపల్లికోట గ్రామానికి చెందిన కాట్రేవుల అంకయ్య ఇటీవల మతి చెందాడు. శనివారం గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో మతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు మంచిక మల్లేష్‌యాదవ్, మండల, గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

మెటీరియల్స్ తీసుకోవడంలో జాగ్రత్తలు పాటించాలి

అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రానికి ఎన్నికల సిబ్బంది చేరుకోవాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



పోలింగ్ మెటీరియల్ తీసుకోవడంలో జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ మెటీరియల్ పంపిణీ పర్యవేక్షణ సెక్టార్ అధికారులు, పోలింగ్ విధులు కేటాయించిన పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు 12వ తేదీ ఉదయం 7గంటలకు జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెటీరియల్ పంపిణీ కొరకు 30 సెక్టార్లు ఏర్పాటు చేశామని, పర్యవేక్షణకు ప్రతి సెక్టార్‌కు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ నెంబర్, బస్సు నెంబర్‌తో ట్రాకింగ్ చేయాలన్నారు. కేంద్రంలో సిబ్బంది సహాయత కొరకు పోలింగ్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల ప్రకారం ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారిగా వచ్చిన సిబ్బంది వివరాలు హాజరు నమోదు పక్కగా చేయాలని ఆయన సూచించారు. వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ఈవీఎం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. మెటీరియల్ పంపిణీ పర్యవేక్షణ నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పర్యవేక్షణ నోడల్ అధికారిగా మత్స్య శాఖ అధికారి అవినాష్‌ను నియమించినట్లు తెలిపారు. విధులు కేటాయించిన అధికారులు తప్పనిసరిగా ఐడి కార్డు ధరించాలని ఐడికార్డు లేకపోతే కేంద్రంలోకి అనుమతించరని పటిష్టమైన బందోబస్తు, సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మెటీరియల్ తీసుకోవడంలో జాగ్రత్తలు పాటించాలని, ఎలాంటి పొరపాట్లును ఆస్కారం ఇవ్వొద్దని సూచించారు. మెటీరియల్ పరిశీలన తదుపరి ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి మెటీరియల్తో పోలింగ్ కేంద్రాలు చేరుకుని పోలింగ్ కేంద్రం పరిసరాలను పరిశీలన చేసి తదుపరి పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగీలాల్, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరా మాయం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 147పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా మాయమైంది. మరో 24గంటల్లో వరంగల్ పార్లమెంటు ఎన్నికలు జరగనున్న దశ్య సీసీ కెమెరా మాయం కావడంపై అధికారులు తర్జనభజన అవుతున్నారు. 147 పోలింగ్ కేంద్రంలోని రూములో తలుపు పక్కకు సీసీ కెమెరాను రెండు రోజుల క్రితం ఏర్పాటు చేశారు. వేసిన తాళం వేసినట్లే ఉండగా సీసీ కెమెరా మాత్రం మాయం కావడంతో అధికారులకు అంతు పట్టడం లేదు. తాళం వేసిన రూము నుండి సీసీ కెమెరా ఎలా మాయం అవుతుందని అధికారులు ఆశ్చర్యపోతున్నారు.

వరంగల్ పార్లమెంట్ ఎన్నిక ఈనెల 13న సోమవారం జరగనున్న నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం రూమ్ లోపల సీసీ కెమెరాలు రెండు రోజుల క్రితం ఏర్పాటు చేశారు. వచ్చిన అధికారులు పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నారు తప్ప సీసీ కెమెరాల వైపు చూడడం లేదు. దీంతో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు సీసీ కెమెరాలు శనివారం నుండి సోమవారం రాత్రి పోలింగ్ ఈవీఎంలు వెళ్లేదాకా సీసీ కెమెరాలు పని చేయాలన్నారు. దీంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఒక ప్రవేట్ ఏజెన్సీ గాంధీనగర్ గ్రామం నుండి మానిటరింగ్ చేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం 147 పోలింగ్ బూత్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా ఆన్లైన్లో కనబడకపోవడంతో అనుమానం వచ్చిన అతను రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో రెవెన్యూ అధికారులు 147 పోలింగ్ బూత్ వద్దకు వచ్చి రూమ్ తాళాలు తీసి చూడగా సీసీ కెమెరా మాయమైనట్లు తెలుసుకున్నారు. దీంతో వచ్చిన అధికారులు సీసీ కెమెరా ఎలా మాయం అవుతుందని స్థానిక ఎస్సైకి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. పోలీసులు ఈ విషయంపై పర్యవేక్షిస్తున్నారు.

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి చిత్రామిశ్రా

తహసీల్దారులతో పలు అంశాలపై సమీక్ష

నవతెలంగాణ-ములుగు



ఎన్నికల సంఘం నియమనిబంధనల మేరకు ముందస్తు ప్రణాళికలు పూర్తి చేసి మే 13న జరిగే ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సన్నదం కావాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ చిత్రామిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసిల్దార్‌లతో ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ చిత్రామిశ్రా మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని, ఎక్కడైనా పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. పోలింగ్ 72 గంటల ముందు పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు. ఈ నెల 12వ తేదీన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల్లో చేసే ఏర్పాట్లను అంశాల వారీగా దిశా నిర్దేశం చేశారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్, పార్కింగ్ ప్లాన్ ప్రణాళికబద్దంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ఓలతో కూడిన హెల్ప్ డెస్కను ఏర్పాటు చేయాలన్నారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్‌కు ఒక రోజు ముందే క్షేత్రస్థాయిలో వసతులను చూసుకోవాలన్నారు. పోలింగ్ అధికారులు సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా చూడడంతో పాటు వారికి వేసవి దష్ట్యా తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి.శ్రీజ, డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా రవాణ శాఖ అధికారి ఎండీ సిరాజ్‌ఉర్‌రహమాన్, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, తహసిల్దార్లు విజయ భాస్కర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి



భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని భూపాలపల్లి నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వర్తించనున్న జిల్లా పోలీసులు, సిఆర్పిఎఫ్ , బిఎస్ఎఫ్ కేంద్ర బలగాలు, పారెస్ట్, టిఎస్ఎస్‌పి శిక్షణ కానిస్టేబుళ్లకు జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్‌హాల్లో శనివారం ఎస్పి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు పోలింగ్ స్టేషన్లో వద్ద నిర్వర్తించాల్సిన విధులు, పోలింగ్ ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. పోలీసు అధికారులు సిబ్బందికి ఏదైనా సందేహాలు ఉంటే పై అధికారుల వద్ద తమ అనుమానాలను నివత్తి చేసుకోవాలన్నారు.

జిల్లాలో ఎన్నికల సంఘం నిర్ణయించిన సమయం ప్రకారం ఈ నెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుందని ఎస్పి కిరణ్ ఖరే గారు పేర్కొన్నారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఓటరు స్లిప్పులు, జిల్లా ఎన్నికల అధికారి అనుమతి పొందిన ఐడి కార్డులు ఉన్న వారిని మాత్రమే అనుమతించాలన్నారు. ఎండ తీవ్రత నేపద్యంలో ఓ.ఆర్.ఎస్ మంచినీటిని ఎక్కువగా తాగుతూ పోలీసు, వివిధ విభాగాల ఎన్నికల సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలు, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని ఎస్పి పేర్కొన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీయంలను స్ట్రాంగ్ రూముల వరకు పోలీసులు తరలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్‌రావు, సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ బాబు, బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాన్డెంట్ అజయ్, భూపాలపల్లి, చిట్యాల సిఐలు నరేష్ కుమార్, మల్లేష్, ఎలక్షన్ సెల్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ రామకష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, రిజర్వు ఇన్ స్పెక్టర్లు నగేష్, కిరణ్, శ్రీకాంత్, రత్నం, సిఆర్పిఎఫ్, బీఎస్ఎఫ్ ఎస్ఐలు, భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

వాతావరణ మార్పుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

కొనుగోళ్లలో వేగం పెంచాలి

కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు ఆదేశాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



జిల్లాలో రానున్న మూడు రోజుల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్ష సూచన, వాతావరణంలో మార్పుల నేపథ్యంలో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు పాటించాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలను, రైతులకు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారురు. శనివారం మండల పరిధిలోని పెద్దతూండ్ల, వెల్మపల్లి, అడ్వాలపల్లి, ఇప్పలపల్లి, కొయ్యుర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులను దష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కేటాయించిన మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. ధాన్యం దిగుమతి కోసం హమాలీలను అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్ష సూచన ఉన్న నేపథ్యంలో కోసిన ధాన్యం తడవకుండా తార్పాలిన్లు కప్పాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల ఇంఛార్జిలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యా మ్నాయ ఫోటో గుర్తింపు కార్డు లలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియో గించుకునే అవకాశం ఎలక్షన్ కమీషన్ కల్పించిందని పేర్కొ న్నారు. ఎపిక్ కార్డు లేని వాళ్ళు ఆధార్ కార్డు, ఈజీఎస్ జాబ్ కార్డు, బ్యాంకు, పోస్టఆఫీస్ వారిచే జారీ



చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పి.ఆర్. కింద ఆర్.జి.ఐ. జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్‌పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పి.ఎస్. యు.లు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యు.డి ఐ.డి.) లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. అర్హులైన ఓటర్‌లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా ఈ నెల 13న తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియో గించుకోవాలని సూచించారు.

జిల్లా లో 144 సెక్షన్ విధిస్తూ ఉత్తర్వులు జారీ

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ములుగు జిల్లా పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలను నివారించడానికి, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం కోసం, లోక్‌సభ ఎన్నికల దష్ట్యా శనివారం సాయంత్రం 4గంటల నుండి ఈ నెల 14 సాయంత్రం 4గంటల వరకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఐదుగురు (5) కంటే ఎక్కువ మంది వ్యక్తుల సమావేశాన్ని నిషేధించడం జరిగిందని తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్న సమయంలో చట్టవిరుద్ధమైన సమావేశాలపై పూర్తి నిషేధం, బహిరంగ సభల నిర్వహణపై నిషేధం ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు.



బైక్‌ని ఢీ కొట్టిన ఇసుక లారీ

మహిళకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన నికిత తన భర్తతో కలిసి శనివారం కారంపొడి, పసుపు పట్టుకొని వరంగల్‌కు వెళ్తున్నారు. తాడ్వాయి-పస్రా 163వ జాతీయ రహదారిపై ఇసుక కోసం వెళ్తున్న లారీ అతివేగంతో ఢీకొట్టింది. దీంతో మహిళకు కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో ఆమెను ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ అధ్యక్షతన శనివారం లక్ష్మీదేవి పేట ఎంపీటీసీ పత్రి లక్ష్మి దశరథం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరికల సమావేశం ఏర్పాటు చేయగా ఆ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ హాజరై బీఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీటీసీ, సుమారుగా 30మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిసిసి ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు మల్లాడి రామ్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు భానోత్ రవిచందర్ ,జిల్లా అధికార ప్రతినిధి వెంకటాపూర్ రామప్ప మండల ఇన్చార్జ్ కుమార్ గౌడ్, లక్ష్మీదేవి పేట ఎంపీటీసీ భాస్కర్, లక్ష్మీదేవి పేట గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి, యూత్ మండల అధ్యక్షులు కట్టె కోళ్ల వెంకటేష్, ఎస్టీ సేల్ మండల అధ్యక్షుడు వీరేష్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ నక్క సదయ్య, నాయకులు జంగిలి రవి, రామాచారి,రెడ్డి గణపతి పాల్గొన్నారు.

ఏరియాను సందర్శించిన సీఅండ్ఎండీ

నవతెలంగాణ-కోల్ బెల్ట్

ఉప్పలపల్లి ఏరియాను సింగరేణి సంస్థ సిఅండ్ఎండీ ఎన్. బలరాం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఏరియాలోని వివిధ పనుల మేనేజర్లు, ఏజెంట్లతో ఉత్పత్తి, ఉత్పాదికపై సమీక్ష నిర్వ హించారు. అనంతరం కేటికే ఓసి2 ఉపరితల గనిని సంద ర్శించి



బొగ్గు వెలికితీత ప్రక్రి యను, యం త్రాల పని తీరును పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తిని వేగవంతం చేయాలని సూచించారు. దానికి కావాల్సిన ఏర్పాట్లను సరిచూసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట ఏరియా జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్, ఎస్ఓ టు జి ఎం కవీంద్ర, గని ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్రాంరెడ్డి, ఏరియా ఇంజనీర్ రామకష్ణారెడ్డి, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | మే 12, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీకే బీసీల సంపూర్ణ మద్దతు

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణగౌడ్



నవతెలంగాణ-హనుమకొండ

దేశవ్యాప్తంగా బీసీల ఆకాంక్షలు నెరవేరాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే ఏకైక పరిష్కారమని, బీసీలను నట్టేట ముంచిన భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ అన్నారు. శనివారం హనుమకొండలో రవి కష్ణ గౌడ్ మాట్లాడుతూ కులగణన జరగడమే ద్వార బీసీల రిజర్వేషన్ పెంపు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అందుకే లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలపినట్లు చెప్పారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మొదటి సంతకం బీసీ కులగణ న చేపడతా అని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు తెలిపారు. పదేళ్లుగా దేశంలోని బిజెపి, రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం బీసీలను అన్ని రంగాలలో మోసం చేసిందని దుయ్యబట్టారు. కేంద్రంలో మోడీ బీసీ మంత్రిత్వ శాఖ, బీసీల కులగణన ఏర్పాటు చేయకపోవడంసిగ్గుచేటని విమర్శించారు. రాజకీయాల పార్టీల అతీతంగా బీసీలందరూ మే 13నజరుగనున్నఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

ఓటింగ్ నమోదులో ముందుండాలి

నవతెలంగాణ-నెక్కొండ



పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకుని తెలంగాణ ఓటర్లు దేశంలోనే ముందుండాలని వరంగల్ డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, తెలంగాణ స్టేట్ కన్జ్యూమర్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ కోరారు. నెక్కొండ రైల్వే స్టేషన్, బస్టాండ్ కూడలి, అంబేద్కర్ సెంటర్లలో శనివారం వినియోగదారుల సంఘాలు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో 100 శాతం ఓటింగ్ నమోదు లక్ష్యంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రయాణికులు, చిరు వ్యాపారులు, వివిధ వర్గాల ప్రతినిధులను కలిసి ఓటు వినియోగంతో ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఎన్నికలవేళ తమ పార్టీకే ఓటు వేయాలని తమ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీలు ప్రచారం చేసుకోవడం సహజమని, తాము మాత్రం మాకు ఓటేయమంటూ రాలేదని, నచ్చిన ఎవరికైనా ఓటు వేయాలని కోరుతున్నామన్నారు. అభ్యర్థులు ఎవరో నచ్చకుంటే నోటా కైనా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి కార్యదర్శి ఈగ సత్యనారాయణ, వినియోగదారుల ఉపాధ్యక్షులు నాగేల్లి సారంగం, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు బెజ్జం కి ప్రభాకర్, స్వచ్ఛంద సంస్థల ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రాజశేఖర్, నెక్కొండ రైల్వే టికెట్స్ అవేర్నెస్ ఫోరం కన్వీనర్ గోరంట్ల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

నవతెలంగాణ-చెన్నారావుపేట



నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి, ఖానాపురం, నల్లబెల్లి, నెక్కొండ, చెన్నారావుపేటతో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి గత వారం రోజులుగా ముమ్మరంగా వలసల పర్వం కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న వారిని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పార్టీ కప్పి సాధారణంగా ఆహ్వానిస్తున్నారు. శనివారం చెన్నారావుపేట పిఎసిఎస్ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి దొంతి మాధవరెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.

మాదిగల అవకాశాలను కొల్లగొడుతున్న కడియం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మాదిగల అవకాశాలను కడియం శ్రీహరి కొల్లగొట్టారని వరంగల్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి గాదెపాక అనిల్ అన్నారు. శనివారం హనుమకొండ లో కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనిల్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఎక్కువగా ఉన్న మాదిగలను కాదని బైండ్ల సామాజిక వర్గానికి చెందిన కడియం కావ్యకు పార్లమెంటు టికెట్ కేటాయించడం అంటే మాదిగలను కాంగ్రెస్ పార్టీ అవమానించడమే అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొన్ని ఏళ్లుగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న వారిని కాదని అవకాశాల కోసం అధికారం ఎక్కడ ఉంటే అక్కడికే వచ్చి వాలే కడియం శ్రీహరి లాంటి కుటుంబాన్ని తీసుకోవడం ఏంటి అని ప్రశ్నించారు.

బి ఆర్ఎస్ పార్టీలో టిక్కెట్ తీసుకుని 20 కోట్ల రూపాయలు తీసుకొని ఆ రోజు సాయంత్రం ఏ కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ టికెట్ సైతం తీసుకొని బిఆర్ఎస్ కు వెన్నుపోటు పొడిచిన కడియం శ్రీహరి రేపు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే మళ్లీ బిజెపిలోకి వెళ్తారని అన్నారు. జనాభా తమాషా ప్రతిపాదికన్నా సీట్లు కేటాంచాల్సి ఉండగా రెండు మాలలకు కేటాయించి ఒకటి బైండ్ల సామాజిక వర్గానికి కేటాయించడం వల్లనే మాదిగల అస్తిత్వాన్ని కాపాడటానికి తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వికాస్, భాస్కర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద మోడీ బీజేపీని ఓడించండి : సీపీఐ

- న్యూ శాయంపేటలో సీపీఐ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-హన్మకొండ

సిపిఐ బలపరుస్తున్న వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ దర్శి సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఇండియా కూటమి మద్దతు పలుకుతున్న వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని భారతకమ్యూనిస్టు పార్టీ (సీపిఐ) నాయకులు వేల్పుల సారంగపాణి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్లోని న్యూ శాయంపేట లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల గౌరవం లేని దళిత, గిరిజన,మైనారిటీల వ్యతిరేక పార్టీ, బిజెపి 10 సంవత్సరాల పాలనలో పేదలకు చేసిన అభివద్ధి ఏమి లేదు గాని ఈ దేశంలో ఉన్న పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాదులకు అనుకూలంగా చట్టాలను చేసి దేశ సంపదను కొద్దిమంది చేతిలో పెట్టడానికే ప్రయత్నిస్తున్నారని దేశంలో పేదల నిర్మూలన, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వీటికి వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తుందని హామీలు మరిచిన బిజెపి ప్రభుత్వాన్ని ఎన్నికలలో ఓడించాలని అన్నారు. నిరుద్యోగులకు, రైతులకు న్యాయం చేయలేని బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. విద్యావంతురాలిగా, వైద్యురాలిగా సేవలందించిన కడియం కావ్యను పార్లమెంట్ కు పంపిస్తే ఈ ప్రాంత ప్రజల గొంతును పార్లమెంట్ లో వినిపిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,సహాయ కార్యదర్శి మద్దేల ఎల్లేష్, మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్ ,వేల్పుల సారంగపాణి, ఏశబోయిన శ్రీనివాస్, భాష బోయిన సంతోష్ ,వేల్పుల చరణ్ యాదవ్, సుదర్శన్అనురాధ, ప్రభాకర్,బి సంధ్య, ఎస్ మానస, జి చందనహనుమంతు రాజు, సురేష్ ,రాజేష్ , శివ, తాళ్ల పెల్లి రాజుగౌడ్, వి. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి



నవతెలంగాణ-నడికూడ

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పరకాల ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో శనివారం పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో సిఆర్పి ఎఫ్ పరకాల పోలీసులు సంయుక్తంగా నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో ఫ్లగ్ మార్చ్ కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకే పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పోలీసులు అలాగే సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నవతెలంగాణ-ఆత్మకూరు



రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మరణించిన సంఘటన ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ క్రాస్ జేర్రిపోతుల వాగు వద్ద గల జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. ఎస్సై రాజేష్ రెడ్డి కథనం ప్రకారం ములుగు జిల్లా మల్లంపల్లి శివారు శ్రీనగర్ గ్రామానికి చెందిన నాగు సుధాకర్ (52) ద్విచక్ర వాహనం పై పనుల నిమిత్తం వరంగల్ వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో జేర్రిపోతుల వాగు సమీపంలోని మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి క్రింద పడటంతో సుధాకర్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించాడని ఎస్సై తెలిపారు. సీఐ క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎర్రజెండా నీడలో లక్ష్మయ్య పోరాటం కొనసాగిస్తాం

నవతెలంగాణ-నెక్కొండ



పేద ప్రజల హక్కులపై ఎదురొడ్డి పోరాడిన కామ్రేడ్ పొలెపల్లి లక్ష్మయ్య త్యాగం వదా కానివ్వమని, ఎర్రజెండా నీడలో ఆయన పోరాటాన్ని కొనసాగిస్తామని ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామంలో కమ్యూనిస్టు నాయకుడు, కామ్రేడ్ పొలెపల్లి లక్ష్మయ్య సంతాప సభ సీనియర్ నాయకులు కామ్రేడ్ మేకల యాదగిరి అధ్యక్షతన జరుగగా లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాలిగోని రవి మాట్లాడుతూ లక్ష్మయ్య యవ్వనం అంతా పీడిత ప్రజల జీవితాలను బాగు చేయడానికి, హక్కుల సాధన కోసం ఎర్రజెండా నాయకత్వం లో ప్రజా ఉద్యమాలు నిర్మించిన నాయకుడన్నారు.

భూమి లేని పేద ప్రజలను సమీకరించి భూ పోరాటం నిర్వహించి వందలాది ఎకరాల్లో పంటలు వేసి పేదలకు స్వాదీనం చేసిన నాయకుడు లక్ష్మయ్యా సేవలను కొనియాడారు. ఈ సంతాప సభ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, నాగెల్లి కొమురయ్య, డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజా సాహెబ్, జిల్లా నాయకులు కేశెట్టి సదానందం , సింగతి మల్లికార్జున్ , జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్, మండల కార్యదర్శి గాజుల వెంకటయ్య, మహ్మద్ ఇస్మాయిల్, బుడిమె సురేందర్, గీసపాక కొమురయ్య, గడ్డం సాంబయ్య, రాం బ్రహ్మం, గొలుసు బిక్షపతి, లక్ష్మయ్య కుమారుడు శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

13న సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్

నవతెలంగాణ-శాయంపేట

ఏజెన్సీ ప్రాంతాలైన భూపాలపల్లి, ములుగు నియోజకవర్గాల్లో ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకే కొనసాగుతుందని ఎంపీడీవో ఫణీ చంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని 24 గ్రామాలలో మల్టీపర్పస్ సిబ్బందితో చాటింపు వేయించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఈ నెల 11 సాయంత్రం 4 గంటల నుండి ఈనెల 13 సాయంత్రం 4 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుం దని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భూవేష్ మిశ్రా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఐదుగురికి మించి గుంపులుగా ఉండవద్దని తెలిపారు. ప్రజలందరూ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించాలని ఎంపీడీవో కోరారు.